రేచర్ల వెలమ రాజుల దుర్భేద్యమైన రాజధాని

# దేవరకొండ దుర్గం

## సంపూర్ణ చరిత్ర

SPECIAL EDITION

ILLUSTRATED




దేవరకొండ దుర్గాన్ని రాజధానిగా చేసుకొని క్రీ. శ. 1326 నుంచి 1475 వరకు రేచర్ల పద్మనాయక వెలమ రాజులు తెలంగాణను రాజ్యంగా పరిపాలించారు.

నిరంజన్ మొహమ్మద్

# దేవరకొండ దుర్గం

---

## సంపూర్ణ చరిత్ర

నిరంజన్ మొహమ్మద్

GIFT *Certificate*

TO:

______________________________________

______________________________________

FROM:

______________________________________

______________________________________

DATE: ______________________________

Would you like to get a copy of

**దేవరకొండ దుర్గం?**

PLEASE VISIT:

**http://www.devarakonda.org/**

# దేవరకొండ దుర్గం

---

## సంపూర్ణ చరిత్ర


BY

NIRANJAN MOHAMMED

( రచన, సంకలనం, సంపాదకీయం )

( AN INDEPENDENT RESEARCH SCHOLAR IN DIVERSIFIED FIELDS )



DIAMOND BOOKS

www.diamondbooks.ca

SAN FRANCISCO - TORONTO - LONDON - HYDERABAD

2024

DIAMOND BOOKS - INDIA

Hyderabad, TG, INDIA
http://www.diamondbooks.ca

Copyright © 2024 – DIAMOND BOOKS. All rights reserved.

BIBLIOGRAPHIC INFORMATION

**'DEVARAKONDA DURGAM'**
FROM THE FOLLOWING SOURCES:

VELUGOTIVARI VAMSAVALI,
VELUGOTIVARI VAMSACHARITRAMU.

SIMULTANEOUSLY PUBLISHED IN
INDIA, CANADA, AND IN THE U. S. A.

Published in Canada by DIAMOND BOOKS - CANADA, an imprint of DIAMOND PUBLISHERS - http://www.diamondpublishers.com

FIRST EDITION: JULY, 2024.

PAPERBACK EDITION : ISBN: 978-1-77375-122-1

PRINTED IN THE UNITED STATES OF AMERICA.

# ముందు మాట

ఇప్పుడు మనకు **దేవరకొండ దుర్గం** లో కనిపించే భౌతిక విషయాల గురించే కాకుండా, దుర్గం వెనుక దాగి ఉన్న చరిత్రను సరళమైన తెలుగులో మరియు అందరికి **చక్కగా అర్థమయ్యే రీతిలో**, మన అందరి ముందుకు తీసుకురావడమే ఒక **లక్ష్యముగా**, నేను ఈ చిరు పుస్తకాన్ని వ్రాయడము జరిగింది. ఇదంతా, ఒక **'పుక్కిటి పురాణము'** అని కాకుండా, అంతకు ముందే కొందరిచే వ్రాయబడ్డ కొన్ని వ్యాసాలను, రచనలను ఆధారముగా చేసుకొని, **చారిత్రిక స్వచ్ఛతకు నిర్ధారిత మూలాలను** ఉపయోగించి మరియు వాటి **తనిఖీ** (investigation) చేసి, ఈ పుస్తకము వ్రాయబడ్డది.

చారిత్రిక సమాచార స్వచ్ఛతకు, నేను వాడిన మూల గ్రంధాలు:

1. **వెలుగోటివారి వంశావళి** – కీ. శే. శ్రీ. నేలటూరి వెంకటరమణయ్య.
2. **వెలుగోటివారి వంశచరిత్రము** - కీ. శే. శ్రీ. వెల్లాల సదాశివశాస్త్రి.

పూర్తి వివరణకు, ఇతర నిర్ధారిత సమాచారం కూడా కొంత మేరకు ఇందులో సంకలనం చేయడము జరిగింది. ఇందుకు దోహదపడినటువంటి రచనలను చేసిన వారందరికి కూడా నా యొక్క హృదయపూర్వక ధన్యవాదములు.

- నిరంజన్ మొహమ్మద్.

పూర్వ కాలములో రాజులు తమ రాజకీయ వ్యవహారాలను, సామ్రాజ్య స్థితి గతులను తమ యొక్క ఆస్థాన కవుల ద్వారా రచింపజేసి వాటిని శిలలపై చెక్కించేవారు, వాటినే **శిలా శాసనాలు** అంటారు. అప్పటి కవులు తమ పాండిత్యాన్ని సహజంగా తమకున్న **సాహిత్య పరిజ్ఞానముతో** పూర్తిగా **గంభీరమైన ఛందస్సుతో** (ఉత్పలమాల, సీస పద్యము, కంద పద్యము, మొదలగు పద్యాల రూపకంగా) రచనలు చేసేవారు. పద్మనాయక వెలమ రాజుల చరిత్ర విషయములో కూడా ఇదే జరిగింది. ఆ కాలపు రచనలు ఇప్పుడు అందరికి అర్థము కావు, కేవలము కొందరికి తప్ప, **వెలుగోటివారి వంశావళి** మరియు **వెలుగోటివారి వంశచరిత్రము** కూడా అందరికి అర్థము కానీ పరిస్థితిలో ఉన్నాయి. అందుచేత, నాకున్న తెలుగు సాహిత్య పరిజ్ఞానంతో కొంత చెమటోడ్చి, వాటిని విప్పి, చదివి, అర్థము చేసుకొని మరియు అందులోని విషయాలను కూడా ఇతర మూలాల ద్వారా **స్వచ్ఛతను ఖచ్చింతంగా నిర్ధారించి, ఈ పుస్తకము వ్రాయడము జరిగింది.** ఇతరులు రాసిన వ్రాసిన వ్యాసాలను, రచనలను కూడా చదివి, అర్థము చేసుకొని, వాటిని కూడా **ఖచ్చితమైన మూలాల** ద్వారా **స్వచ్ఛతను నిర్ధారించి**, ఈ "**దేవరకొండ దుర్గం – సంపూర్ణ చరిత్ర**"ను ఒక చిన్న పుస్తక రూపకంలో మన అందరి ముందుకు తేవడము జరిగింది.

వెలుగోటివారి వంశావళిని 1939 లో శ్రీ. నేలటూరి వెంకట రమణయ్య గారు (Reader in Indian History and Archaeology, University of Madras) అప్పటి ఆచార్యులైనటువంటి శ్రీ. కే. ఏ. నీలకంఠ శాస్త్రి గారి సంపాదకీయంలో వ్రాసారు. అందుకు కూడా వారిద్దరు ఒక రెండు మూల పత్రాల సేకరణను ఉపయోగించడము జరిగింది. అవేమిటంటే, 'Government Oriental Manuscripts Library of Madras' లో ఉన్న 'Mackenzie Collection Numbers: **14–4–17** and **15–4–3**', చారిత్రిక పత్రాలు.

అదేవిధంగా వెలుగోటివారి వంశచరిత్రమును కీ. శే. శ్రీ. వెల్లాల సదాశివశాస్త్రి గారు తెలుగులో వ్రాయడము జరిగింది.

నేను, ఈ పుస్తకము వ్రాయుటలో నన్ను ప్రేరేపించిన (motivated) ఒక నాలుగు ముఖ్యాంశాలు:

1. **శ్రీనాథమహాకవి** రాయబారిగా **దేవరకొండ** దుర్గానికి వచ్చుట.
2. **కోనేరు** మరియు దేవరకొండ దుర్గం యొక్క **ప్రకృతి అందాలు**.
3. దుర్గం యొక్క రెండవ ప్రకారపు **గంభీరమైన కట్టడాలు**, వాటి **అంద–చందాలు**.
4. నేటికీ, కొంతమంది గ్రామ ప్రజలకు నీటిని అందిస్తున్న **ఖిల్లా బావి**.

---

- నిరంజన్ మొహమ్మద్.

నేను, ఈ పుస్తకము వ్రాయుటకు ముందే, **దేవరకొండ ఖిల్లా** (దుర్గాన్ని) ను 2013 మరియు 2017 సంవత్సరాలలో సందర్శించి, స్వయానా, నా మనసారా, చాలినన్ని చిత్రాలు తీసి, వాటిని పదే పదే చూసి ఆనందపడ్డాను. అంతలోనే, నా మనసు ఆపుకోలేక, ఈ **దేవరకొండ ఖిల్లా** వెనుక దాగి ఉన్న **చరిత్రను అందరితో పంచుకోవాలన్న తపనతో**, నేను ఈ చిరు పుస్తకాన్ని వ్రాయడము జరిగింది. నేను వ్రాసిన ఈ చిరు పుస్తకము ఇతరులకు ఉపయోగపడి మరియు వారి మనసును ఆకట్టుకొని, వారిని **దేవరకొండ ఖిల్లా** వరకు తీసుకు రాగలిగితే, నా శ్రమకు ఫలితము లభించినట్లే.

నేను ఈ పుస్తకము వ్రాయుటకు అతి ముఖ్యమైన కారణము ఏమిటంటే, **దేవరకొండ ఖిల్లా** (దేవరకొండ దుర్గం) ఒక పర్యాటక కేంద్రముగా మారి, ప్రాంగణము నందు నిరుపేద కుటుంబాల నుండి వచ్చి మిఠాయిలు, పువ్వులు, కొబ్బరి కాయలు, దండలు, సోడా, ఐస్-క్రీంలు అమ్ముకునే చిన్న-చిన్న వ్యాపారస్తులకు **ఎల్లప్పుడూ** ఒక **జీవనోపాధి** లభించాలన్నదే, నా గొప్ప కోరిక.

మీరు ఈ చిరు పుస్తకాన్ని కొని, చదివి **దేవరకొండ ఖిల్లా** (దేవరకొండ దుర్గం) ను సందర్శించినట్లైతే, నా శ్రమకు ఫలితము లభించినట్లే. ధన్యవాదములు!

– ***నిరంజన్ మొహమ్మద్***,

Devarakonda, July 30, 2024.

# విషయాల పట్టిక

## అధ్యాయాలు

1. దేవరకొండ దుర్గం . . . . . . . . . . . . . . . . . . . . 1

- నిర్మాణం . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 2
- చివరి దశలో . . . . . . . . . . . . . . . . . . . . . . . . 5

2. చిహ్నాలు, దుర్గం పరిసరాలు . . . . . . . . . . . . . . . . 7

- చిహ్నాలు. . . . . . . . . . . . . . . . . . . . . . . . . 11
- పరిసరాలు . . . . . . . . . . . . . . . . . . . . . . . . 12
- నిర్మాణాలు, చెక్కడాలు . . . . . . . . . . . . . . . . . . 14
- కోనేరు . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 16

- నిరంజన్ మొహమ్మద్.

○ శివరాత్రి, ఏకాదశి పర్వదినాల్లో ప్రత్యేక పూజలు . . . . . . . .17

○ దేవతల కొండ, దేవరకొండ . . . . . . . . . . . . . . . . . . . . . .18

○ దొంగ బండ కైఫియతు . . . . . . . . . . . . . . . . . . . . . . . .19

○ నాణాలు దొరకటం. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 19

○ చెరువులు, బావులు . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 20

○ ఖిల్లా బావి . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .20

○ ఖిల్లా బావి – ప్రత్యేక పరిశీలన . . . . . . . . . . . . . . . . . . 21

○ దుర్గం ప్రత్యేకతలు . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 22

3. దేవరకొండ దుర్గం చరిత్ర. . . . . . . . . . . . . . . . . . . . 26

○ రేచర్ల వెలమ రాజుల చరిత్ర . . . . . . . . . . . . . . . . . . . . .27

○ రేచర్ల వెలమ రాజుల వంశావళి . . . . . . . . . . . . . . . . . . 31

- పద్మనాయక సామ్రాజ్య పునాదులు . . . . . . . . . . . . . . . 33
- పద్మనాయక సామ్రాజ్యపు పేరుగాంచిన యుద్ధాలు . . . . 36
- శ్రీనాథమహాకవి రాయబారిగా వచ్చుట. . . . . . . . . . . . . 39
- తొలిసారిగా దేవరకొండ దుర్గం పై ముట్టడి . . . . . . . . . . 43
- స్వతంత్ర పద్మనాయక రాజ్యం అస్తమించడం . . . . . . . . . 45
- కృష్ణదేవరాయల ఆధీనంలోకి . . . . . . . . . . . . . . . . . .46
- కుతుబ్ షాహీల ఆధీనంలోకి . . . . . . . . . . . . . . . . . . 46
- మొగల్ ప్రభువుల ఆధీనంలోకి . . . . . . . . . . . . . . . . . 47
- తన ఔన్నత్యాన్ని కోల్పోయిన దేవరకొండ దుర్గం . . . . . . .47
- పద్మనాయక రాజ్యం అస్తమించిన తర్వాతా . . . . . . . . . . 48
- నవాబు సేనాని 12 (పన్నెండు) సార్లు యుద్ధానికి వచ్చిన కైఫియతు . . . . . . . . . . . . . . . . . . 50


---

- నిరంజన్ మొహమ్మద్.

○ వెలమ సర్దారులు, హజారీలు, జాగీరులు . . . . . . . . . . . . 52

★ దేవరకొండ దుర్గం – ఛాయాచిత్రాలు . . . . . . . . . 54

○ రేచర్ల పద్మనాయక వెలమ రాజుల చరిత్రకు
ఆధారాలు, శిలా శాసనాలు . . . . . . . . . . . . . . . . . . . 55

○ చరిత్రకు ఇతర ఆధారాలు . . . . . . . . . . . . . . . . . . 58

○ చరిత్ర మూల గ్రంధాలు – రచయితలు. . . . . . . . . . . . 60

○ మెకెంజీ కలెక్షన్ . . . . . . . . . . . . . . . . . . . . . . . . 61

## హృదయపూర్వక విజ్ఞప్తి

○ హృదయపూర్వక విజ్ఞప్తి . . . . . . . . . . . . . . . . . . . . 65

★ రచయిత గురించి . . . . . . . . . . . . . . . . . . . . . . . 66

అధ్యాయము

# 1

# దేవరకొండ దుర్గం

నేడు అలనాటి వెలమ రాజుల గుర్రాల పరుగులు కానరావు
వాటి సకిలింపులు వినిపించవు, వీరుల ఖడ్గాలు కానరావు
వాటి తాకిడికి వచ్చే ఖంగు ఖంగు మనే శబ్దాలు వినిపించవు

నేడు దుర్గమందు అలనాటి సంగీత నాట్యాలు కానరావు
కవితా గోష్ఠులు వినిపించవు

కానీ, సువిశాలమైన అలనాటి వెలమ రాజుల కోట
నేడు శిథిలావస్థ స్థితిలో గోచరిస్తుంది.

అయినా, అప్పటి వెలమ ప్రభువుల ధైర్యానికి, సాహసానికి, మరో పేరుగా గంభీరవదనంతో నేడు ఇప్పటికి సాక్షమిస్తుంది ఈ **దేవరకొండ దుర్గం**. తెలంగాణలో అతిబలమైన దుర్గాలలో ప్రధానమైనది ఈ

- నిరంజన్ మొహమ్మద్.

**దేవరకొండ దుర్గం**. హైదరాబాద్-నాగార్జునసాగర్ రహదారిలో నున్న మల్లేపల్లి చౌరస్తా (**కొండమల్లెపల్లి**) మీపంలో, హైదరాబాద్ నగరానికి సుమారు 110 కిలోమీటర్ల దూరంలో ఉంది, ఈ **దేవరకొండ దుర్గం**. నేడు దేవరకొండ నగరములో తలెత్తి చూడగానే మనకు కనిపించే సువిశాలమైన కొండలు మరియు వాటిపై నిర్మించబడ్డ కోట అలనాటి వెలమ రాజుల పరిపాలనకు గొప్ప నిదర్శనాలు. నేడు నగర వాస్తవ్యులు దేవరకొండ దుర్గాన్ని **ఖిల్లా గుట్ట** అని పిలుస్తారు.

## ★ దేవరకొండ దుర్గం నిర్మాణం ★

---

పద్నాలుగవ శతాబ్దము మొదటి భాగములో (క్రీ.శ. 1295-1323), ఇప్పటికి సుమారు 700 సంవత్సరాలకు ముందు, రేచర్ల వంశములో నాలుగవ తరానికి చెందిన **యెఱ్ఱదాచానాయడు** (ఇతని మరొక పేరు: యాచమనాయడు, ఇతని తండ్రి పేరు: వెన్నమనాయడు) రాచకొండను ఏలుతూ, దేవరకొండలోని ఏడు కొండలను ఆధారముగా చేసుకొని దేవరకొండ దుర్గ నిర్మాణాన్ని ప్రారంభించగా, ఐదవ తరానికి చెందిన అతని కుమారుడు **మొదటి సింగమనాయడు** దీనిని పూర్తి చేసాడు. ఆ తర్వాతా వచ్చిన రాజులు కూడా దీనిలో మార్పులు చేర్పులు చేసి ఉంటారు. అయితే, దుర్గాల్లో **స్థలదుర్గము, గిరిదుర్గము, వనదుర్గము,**

**జలదుర్గము** అనే నాలుగు రకాల దుర్గాలుంటాయి. తెలంగాణలో ముఖ్యముగా, గిరి దుర్గాలెక్కువగా ఉండేవి. అందులో దేవరకొండ దుర్గము ఒకటి. గిరి దుర్గాలకు, స్థల దుర్గాలకు మాదిరిగా ఒక **అగడ్త** ఉండవలసిన అవసరంలేదు. **అగడ్త** అంటే, కోట చుట్టూ లోతైన కందకం త్రవ్వి నీళ్లతో నింపటం అని అర్థం. దీన్నే ఆంగ్లములో '*Fosse*' అని అంటారు. అయితే, కోట రక్షణ కొరకు ఒకే ప్రకారం కాకుండా, ఒకదాని వెనుక మరొకటి, ఇలా అవసరమనుకున్నన్ని ప్రాకారాలు నిర్మిస్తారు. ప్రాకారము అంటే, ఎతైన రాతి గోడ అని అర్థం. ఏడుకొండలను చుట్టి ఉన్న ఈ **దేవరకొండ దుర్గం** మొదటి శిలా ప్రాకారము సుమారు పది కిలోమీటర్ల పొడవు ఉంటుంది. ~~ఈ~~ ప్రాకారాన్ని అవసరాన్ని బట్టి నిర్మిస్తారు. ఇది కాక ఇంకా రెండు శిలా ప్రాకారాలున్నాయి. కోటను నిర్మించేముందు కొన్ని విషయాలను పరిశీలించవలసి ఉంటుంది. ఉదాహరణకు, ముఖ్యముగా, ఆ స్థలములో నీటి సౌకర్యము ఉండాలి. నిర్మాణానికి కావలసిన శిలలు మొదలగునవి దగ్గరగా అందుబాటులో ఉండాలి. రాజు, రాజు పరివారం, సైనికులు మరియు మొదలగు వారు నివసించేందుకు అక్కడ విశాలమైన స్థలము ఉండాలి, ఆయా కాల పరిస్థితులకనుగుణంగా ఒక వ్యూహాత్మక

స్థానంలో (*Strategic Position*) ఉండాలి. దేవరకొండ దుర్గానికి ఇవన్నీ కలసివచ్చినట్లుగా అతి చక్కగా అమరి ఉన్నాయి.

దుర్గ నిర్మాణానికి నిర్మాణ స్థలములో దొరికే గ్రానైట్ రాయిని వాడినారు. ఈ కొండ మీద కొండను అనుకొని తగినన్ని నీటి వసతులున్నాయి. సుమారు రెండు చదరపు కిలోమీటర్ల స్థలములో ఈ దుర్గం నిర్మించబడ్డది.

కొండపై చాలా వరకు ఆవాసయోగ్యమైన సమతల ప్రదేశాన్ని, అందుబాటులో ఉన్న స్థలాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలోచిస్తే రాజు, రాజు పరివారం, ముఖ్యమైన అధికారులు వారి కుటుంబాలు మరియు దుర్గ రక్షణకు అవసరమైన సైనికులు తప్ప, ఓరుగల్లు కోటలా సామాన్య ప్రజలు ఇందులో ఉండేవారు కాదు అనిపిస్తుంది. భూమట్టానికి సుమారు 500 (ఐదు వందల) అడుగుల ఎత్తులో దీని శిఖర ప్రదేశాలున్నాయి. రేచర్ల వెలమ రాజులు దేవరకొండ సప్తగిరులపై ఈ దుర్గాన్ని మహోన్నతంగా నిర్మించారు. వారిది జనరంజక పాలన. సాహిత్య ప్రక్రియలోనూ రేచర్ల వెలమ రాజుల కృషి మరపురానిది. **బేతాళనాయుడు** మూల పురుషుడిగా చెప్పబడే ఈ రాజులు స్వయంగా పండితులవటం వల్ల, శత్రు దుర్భేద్యంగా రాజ్యాన్ని పాలిస్తూనే కవులకు, పండితులకు ఆశ్రయం కల్పించారు. వారి యొక్క కాలంలో ఎన్నో

ప్రబంధ కావ్యాలు రాయబడ్డాయి. అప్పటి ప్రబంధకవి **శ్రీనాథుడు** రాయబారిగా పద్మనాయక ప్రభువుల దగ్గరికి ఈ దుర్గాన్ని దర్శించినప్పుడు, ఇక్కడి సాహితీ వైభవానికి ఆశ్చర్యపోయారు అని అంటారు.

## ★ దేవరకొండ దుర్గం చివరి దశలో ★

---

వంద సంవత్సరాల క్రితం వరకు కూడా దసరా రోజున కోటలో కచేరి అలంకరింపజేసి, అచ్చట, అప్పటి నైజాం వారి ఆదేశాల ప్రకారము తత్సంబంధిత తాసీల్దారు మామూలు, మర్యాదలు జరిపే వారనీ, తొమ్మిది హజారి గ్రామాల నుండి తొమ్మిది యాటలు (గొర్రెలు, మేకలు) వచ్చేవని **వెలుగోటివారి వంశచరిత్రము** ద్వారా తెలుస్తుంది. దేవరకొండ దుర్గం తురుష్కుల పాలనలోకి వచ్చాక గుట్ట లోపలి ప్రాంగణములో ఉన్న రామాలయాన్ని మసీదుగా మార్చారట, కాని ఇప్పుడు మనకు అలాంటివి ఏమి కనిపించవు. లోపలి ఆలయాలు అన్ని చెక్కుచెదరకుండా అలాగే ఉన్నాయి. అంటే, ముస్లిం రాజులు పెద్దగా దేవరకొండ దుర్గానికి మార్పులు, చేర్పులు చేసినట్లుగా లేదు మరియు దేవరకొండ దుర్గాన్ని పెద్దగా పట్టించుకోలేదు. పద్మనాయక రాజ్యం

అస్తమించిన తర్వాత బహమనీ సుల్తానులు పూర్తిగా గోల్కొండ పైనే ఎక్కువ దృష్టి పెట్టినారు అని కూడా తెలుస్తుంది.

దేవరకొండ దుర్గంలో రెండుమూడు గుళ్ళున్నా కూడా వాటిల్లో శిల్ప సంపద ఏమాత్రము లేదు. రేచర్ల వెలమ రాజులు తమ తమ ఆదాయములో అధిక భాగం రాచకొండ, దేవరకొండ కోటల నిర్మాణానికి మరియు ఇతర రాజులతో యుద్దాల కోసం ఖర్చుపెట్టి ఉంటారు. అయితే, **మాదానాయడు** ఇప్పటి నల్లమల అడవుల్లో నిర్మించిన **ఉమామహేశ్వరము** మండపంలో కొంత శిల్ప సంపద ఇప్పటికి ఉంది. దేవరకొండ రాజులు సాహిత్య కళా పోషణలో బాగానే కృషి చేశారు అని దీన్ని బట్టి తెలుస్తుంది.

## అధ్యాయము

# 2

# చిహ్నాలు, దుర్గం పరిసరాలు

ఈ ఎత్తు నుంచి కోట చుట్టూ సుమారు పది కిలోమీటర్ల వరకు శత్రువుల రాకపోకల్ని గమనించవచ్చును. ఇది అతి **దుర్భేద్యమైన** (*Formidable*) కోటగా పేరు తెచ్చుకున్నది మరియు అతిబలమైన దుర్గాలలో ప్రధానమైనది. అందుకే, వెలమ రాజులు రాచకొండ–దేవరకొండ దుర్గాలను కేంద్రముగా చేసుకొని సుమారు 150 (నూటా యాభై) సంవత్సరాల పాటు యావత్ (మొత్తం) తెలంగాణను పరిపాలించారు. ఈ **దేవరకొండ గిరిదుర్గం** రేచర్ల పద్మనాయక వెలమరాజుల రాజ్యానికి **రాజధానిగా** ప్రఖ్యాతి గాంచింది.

దేవరకొండ దుర్గాన్ని రాజధానిగా చేసుకొని క్రీ. శ. 1326 నుంచి 1475 వరకు (149 సంవత్సరాలు) రేచర్ల పద్మనాయక వెలమ రాజులు యావత్ తెలంగాణను స్వయంప్రతిపత్తి గల రాజ్యముగా పరిపాలించారు.

చిన్న, పెద్ద అన్ని కలిసి 360 (మూడు వందల అరవై) బురుజులు, 9 (తొమ్మిది) మహాద్వారాలు, 23 (ఇరవైమూడు) పెద్ద బావులు, 53 (యాభైమూడు) దిగుడుబావులు, 6 (ఆరు) కోనేర్లు, 5 (అయిదు) చిన్న కొలనులు మరియు 13 (పదమూడు) ధాన్యాగారములు ఉండేవని **కీ.శే. వెల్లాల సదాశివశాస్త్రి** గారు వ్రాసిన **వెలుగోటివారి వంశచరిత్రము** తెలుపుతుంది. అయితే ఇప్పుడు వీటిలో చాలా భాగము శిథిలమై గుర్తు పట్టరాని స్థితిలో ఉన్నాయి.

కోట మొదటి ప్రాకారానికి రెండు సింహద్వారాలున్నాయి. వీటిలో, మొదటిది దాటి రెండవది చేరుకోవాలంటే, రెండు మలుపులు తిరగాలి. అంటే శత్రువులు ఒకవేళ మొదటి సింహద్వారాన్ని దాటినా, రెండవ ద్వారాన్ని చేరుకునేలోపు ఈ మలుపులో మోహరించిన వందలాది సైనికులను దాటి వెళ్లాల్సి ఉంటుంది. అలా వెళ్లగలడం దాదాపు అసంభవమే! అదీగాక, శత్రువులు గనుక పెద్ద సంఖ్యలో ఏదేని కోటలో

ప్రవేశించాలంటే (అ) సింహ ద్వారాలను పగులగొట్టి ప్రవేశించడం. (ఆ) కోట గోడలను కూలదోసి ప్రవేశించడం. (ఇ) కోట గోడలపైకి ఎగబ్రాకి లోపలికి దిగి సింహద్వారాల్ని తెరిచి తమ వారికి ప్రవేశం కల్పించడమో చేయవలసి ఉంటుంది. ఏదేని కోటను చేబట్టవలసి వచ్చినపుడు ఈ మూడు విధానాలను పాటించేవారు. గిరి దుర్గాల విషయములో, అచ్చట నిర్మించబడిన దృఢమైన శిలాప్రాకారాలను ఛేదించడము అతి కష్టము కాబట్టి ముఖ్యంగా సింహద్వారాలను పగులగొట్టడానికి ప్రయత్నించేవారు. ఈ ప్రయత్నములో, పొడవాటి బరువైన మొద్దు దూలాన్ని సైనికులు సమిష్టిగా తమ భుజాలపై మోస్తూ **ఊపు** కొరకు ముందుకూ వెనక్కూ ఉరుకుతూ, సింహద్వారం తలుపులను ఆ మొద్దు దూలాలతో బాదుతూ వాటిని పగులగొట్టడానికి ప్రయత్నించేవారు. ఈ పనికి వీలును బట్టి ఏనుగులను కూడా ఉపయోగించేవారు.

అయితే, ఈ విధంగా చేయడానికి సింహద్వారానికి ముందు కనీసం 50 (యాభై) అడుగుల నిడివి అవసరముంటుంది, కాని రెండు సింహద్వారాలు అతి సమీపంలో ఉండి 'Z' ఆకారములో మలుపు ఉండటం వలన, ఈ విధంగా మొదటి సింహద్వారాన్ని ఆక్రమించగలిగినా, రెండవ సింహద్వారం ముందు నిడివి చాలదు.

కాబట్టి ఈ ద్వారము తలుపును ఈ విధంగా పగుల గొట్టలేరు. **'Z'** ఆకారములో ఇటువంటి నిర్మాణము సాధారణముగా వేరే దుర్గాల్లో కనబడదనే విషయం, అందును బట్టి, ఈ దుర్గ నిర్మాణములో వెలమ ప్రభువులకున్న విశిష్ట ప్రజ్ఞానాన్ని తెలియజేస్తుంది.

మొదటి ప్రాకారానికి రెండవ ప్రాకారానికి మధ్యన కోట చుట్టూ వందల ఎకరాల **వ్యవసాయ క్షేత్రము** ఉంది. ఆనాడు పంటలు పండించడానికి తగినంత నీటి సౌకర్యము ఉండేది. పండిన పంటలను నిలువ చేసేందుకు ధాన్యాగారాలుండేవి. శిలా నిర్మితమైన సైనికవాసాలు, అధికారుల భవనాలు ఉండేవి. ఈ ప్రాంగణంలోనే నరసింహస్వామి ఆలయం ఉంది.

ఇన్ని ఏర్పాట్లతో అలరారుతున్న ఈ ప్రదేశాన్ని పట్టడం దుర్లభం. అంటే, చాలా కష్టము. శత్రువులు కోటను చుట్టుముట్టి ఆహారం అందకుండా చేసి లోపలివారిని లోగదీసుకోవడానికి కూడా ఆస్కారం లేదు. ఎందుకంటే ఇక్కడ పండిన పంటలతో లోపలున్న వారు ఏండ్ల తరబడి తమ కాలాన్ని గడుపగలరు.

అందుకే ముస్లిం రాజులు పన్నెండేండ్లు ప్రయత్నించినా ఈ కోటను గెలువలేకపోయారనే ఒక కైఫియతు ఉంది.

# ★ దేవరకొండ దుర్గంలోని చిహ్నాలు ★

సింహాలు, ధర్మచక్రం, పూర్ణకుంభం (పూర్ణ కలశం), తాబేలు

ఈ రక్షిత ప్రదేశం దాటి విశాలమైన మెట్లగుండా పైకి వెళ్ళితే రెండవ ప్రాకారము వస్తుంది. దీనికి మూడు సింహద్వారాలున్నాయి. అక్కడ వాటిపై, **సింహాలు, ధర్మచక్రం, పూర్ణకుంభం** (పూర్ణ కలశం), మరియు **తాబేలు** చిహ్నాలు చెక్కబడి ఉన్నాయి.

మొదటి, రెండవ సింహద్వారాలపైన మన రాజ్య చిహ్నామైన ధర్మచక్రం, దీనికి ఇరువైపులా సింహాలు చెక్కబడి ఉన్నాయి. మూడవ సింహద్వారంపై ఇప్పుడు మన జాతీయ జలచరమైన తాబేలు చెక్కబడి ఉంది. మొదటి సింహద్వారం రాతి స్తంభాలపై అప్పటి మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చిహ్నామైనటువంటి **పూర్ణకుంభం** (పూర్ణ కలశం) చెక్కడాలున్నాయి. పూర్ణ కుంభం చిహ్నాన్ని ప్రభుత్వాలు స్వీకరించడం ఓ గొప్ప విశిష్టత. ఆనాటి వెలమ ప్రభువులు తమ రాజఠీవికి, బలానికి ప్రతీకగా సింహరూపాలను, ధర్మాపేక్షను చాటుతూ ధర్మచక్రాన్ని, తమకు, తమ ప్రజలకు శుభం కోరుతూ పూర్ణ కలశాలను చెక్కించారేమో అనిపిస్తుంది.

- నిరంజన్ మొహమ్మద్.

పురాతన పురాణాలలో **తాబేలు** జ్ఞానానికి, రక్షణకు చిహ్నాముగా సూచించబడ్డది. అంటే, ఆనాటి వెలమ ప్రభువులకు జ్ఞానము, తెలివితేటలు ఉన్నాయని, రక్షించుకునే సామర్థ్యము ఉందని తెలుపడానికి చెక్కబడిన చిహ్నాము అని తెలుస్తుంది. తాబేలు యొక్క దీర్ఘాయువు (జీవిత కాలం) మరియు దీని శరీరపు గుల్ల (కవచం) శత్రువుల నుండి రక్షణను కల్పించుకునే శక్తి, సామర్థ్యాలు ఉన్నాయని కూడా తెలుపడానికి చెక్కబడిన చిహ్నాము అని తెలుస్తుంది.

## ★ దేవరకొండ దుర్గంలోని పరిసరాలు ★

---

ఈ ద్వారాలను దాటి కొంచెం పైకి వెళ్ళితే **రాజమందిరం**, అంతఃపురం సభావేదికలు ఉన్నాయి. రాజభవనానికి ఎడమవైపు ఎత్తైన కొండపై **రామాలయం** ఉంది. పెద్ద రాతి గుండును చెక్కి ఈ కొండపైకి మెట్లు ఏర్పాటు చేశారు. కొండపై ఆలయం, ఎడమ ప్రక్క రాతిపైనే **కోనేరు** ఉంది. ఆలయం కుడి ప్రక్కన గస్తీ సైనికుల భవనం ఉంది. ఇక్కడి నుంచి చూస్తే, నలుదిక్కులా పది మైళ్ళ ప్రాంతం కనిపిస్తుంది. దీనితో సుదూరంలోని శత్రువుల కదలికలను గమనించే వీలుంది. సమీపంలో ఓంకారేశ్వర ఆలయం కూడా ఉంది. దీనికి కొద్దీ ఎడంగా బావి, ప్రక్కనే

స్నాన వాటికలున్నాయి. ఈ ఆలయం దాటి ముందుకు వెళ్ళితే, కుడివైపున అంతఃపుర అవశేషాలు కనిపిస్తాయి. ఎడమవైపున అలనాటి సంగీత, నాట్య మధురిమలతో ప్రజలను అలరించిన సభావేదిక సగం కూలిపోయి, చెట్లు పెరిగి దర్శనమిస్తుంది. ఇక్కడినుండి వంద గజాల దూరంలో చుట్టూ రాతి కొండలు ఆవరించి ఉన్న కోనేరు ఉంది.

దీనిలో రాళ్ళ పొరల నుంచి ఎల్లప్పుడూ ఊరుతున్న నీరు కోనేరును శతాబ్దాల నుంచి ఎండిపోకుండా ఉంచింది. ఈ నీటికి **'కొబ్బరి నీళ్ల'** రుచి ఉంటుందని స్థానికులు గర్వంగా చెప్పుకుంటారు. ఈ నీరు తాగితే శక్తి వస్తుందనే నమ్మకం ప్రచారంలో ఉండేదట. కోనేటి పక్కనే రాతిలో తొలచిన హనుమంతుని విగ్రహము ఉంది. కోనేటి ఎగువ భాగాన కోట కొంతవరకు చెక్కు చెదరకుండా ఉంది. ఈ దుర్గపు అంతర్భాగములోనే అయిదు పెద్ద ధాన్యాగారాలున్నాయి. వీటిలో సుమారు 30 x 10 x 10 గజాల కొలతలు గల రెండు గరిసెలు ఒకదానికొకటి అనుకోని ఉన్నాయి. వీటిల్లో 4 x 4 అడుగుల నాలుగేసి స్థంభాలున్నాయి. ఈ కొలతలను బట్టి చుస్తే ఒక్కో గరిసెలో మహా అయితే 1500 (పదిహేను వందల) పుట్ల ధాన్యం కంటే ఎక్కువగా నిలువ చేసే అవకాశము లేదు. ఈ దుర్గములో ధాన్యాగారాలకు ఇచ్చిన ప్రాధాన్యతను పరిశీలిస్తే, శత్రు రాజుల ముట్టడికంటే, ఎక్కువ కరువు

కాటకాలను ఎదుర్కొనేందుకు ఎంతో ప్రాధాన్యతను చూపించినట్లుగా మరియు వీటిని ఎంతో శ్రద్దతో నిర్మించినట్లుగా తెలుస్తుంది.

## ★ మనసును ఆకట్టుకునే నిర్మాణాలు, చెక్కడాలు ★

---

ఈ దుర్గములో ముఖ్యముగా చూపరులను ఆకట్టుకునేది దుర్గ నిర్మాణములో వాడిన పెద్ద పెద్ద శిలా ఫలకాలు, శిలా దూలాలు. మధ్యయుగములో హిందువులు నిర్మించిన చాలా గిరి దుర్గాలలో ఇది సాధారణమే. ఆరు నుంచి, పదిహేను అడుగుల పొడవు, రెండు అడుగుల వెడల్పు, ఒకటిన్నర నుంచి, రెండు అడుగుల మందంతో ఉన్న శిలా ఫలకాలు తరుచు కనబడుతుంటాయి. సున్నం మరి ఏ ఇతర బైండింగ్ మెటీరియల్ వాడకుండా ఇటువంటి రాళ్లను ఒకదాని పై మరొకటి పేర్చి ఎతైన ప్రాకారాలు నిర్మించేవారు. మొదట ఈ శిలా ఫలకాలను గుట్టల్లో నుండి పెద్ద పెద్ద రాతి గుండ్లలో నుంచి తొలవడం మరియు వాటిని ఏటవాలుగా, ఇరుగ్గా ఉన్న నిర్మాణ స్థలాలకు చేర్చడము జరిగేది. వాటిని సమతలంగా కావలసిన పరిమాణల్లోకి చెక్కడం, ఆ తర్వాతా వాటిని ఒక్కొక్కసారి 20 (ఇరువై) అడుగుల ఎత్తు వరకు కూడా లేపి ఎతైన ప్రాకారాలను నిర్మించేవారు.

రాయికీ రాయికీ మధ్య దాదాపు చీమలు కూడా దూరడానికి సందులేని విధంగా అమర్చడం చేసేవారు. ఇవన్నీ చూసి ఆలోచిస్తే మనకే ఆశ్చర్యమేస్తుంది. ఆ కాలములో, వారు ఇంత పెద్ద పెద్ద బరువైన రాళ్లను పైకి మోసుకువెళ్లి, అపురూపమైన కట్టడాలను ఎలా నిర్మించగలిగారని ఆలోచిస్తే మనకు అంతు చిక్కదు. ఈ కాలపు 'Civil Engineering' పరంగా ఆలోచిస్తే, వాళ్ళ దగ్గర ఉన్న తెలివి తేటలు ఏమిటో మరియు వారు నిర్మాణ శాస్త్రములో సాధించిన అభివృద్ధి ఏమిటో దీనిని బట్టి మనము ఊహించవచ్చును.

హిందువులు నిర్మించిన కోటల్లో సాధారణంగా మోర్టారుతో (సున్నం, గచ్చు) గానీ, మట్టితో గానీ కట్టినవే అని అంటారు. మోర్టారు వాడటం వలన రాయిని చెక్కే అవసరము తగ్గిపోయి తలపెట్టిన నిర్మాణాన్ని తొందరగా పూర్తి చేయవచ్చును. దేవరకొండ దుర్గంలో మోర్టారుతో కట్టిన కట్టడాలు కూడా ఉన్నాయి. ఇవే కాకుండా కొన్ని వందల సంవత్సరాల క్రితం కట్టిన కొన్ని మట్టి గోడలు కూలి వాటి కప్పులు శిధిలమైనా, అవి ఇంకా నిటారుగా దర్పంగా నిలిచి ఉన్నాయి.

**ఎఱ్ఱదాచానాయుడు** (యాచమనాయుడు) క్రీ. శ. 1295-1323 కాలము వాడు. అంటే, అతను కనీసం క్రీ. శ. 1320 ప్రాంతములో ఈ దేవరకొండ దుర్గ నిర్మాణాన్ని ప్రారంభించి ఉండాలి. అతని

కుమారుడు **సింగమనాయడు** రాచకొండలో స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించి, ఇచ్చట **దేవరకొండ కోట నిర్మాణాన్ని పూర్తి చేశాడు**. సింగమనాయడు యొక్క ద్వితీయ పుత్రుడైన మాదానాయడునితో ప్రారంభించి పద్మనాయక రాజులు రాచకొండ-దేవరకొండలను స్థావరముగా చేసుకొని సుమారు 150 (నూటా యాభై) సంవత్సరాలు యావత్ (మొత్తం) తెలంగాణను పరిపాలించారు మరియు కొంత కాలం రాజ మహేంద్రవర ప్రాంతాల వరకు కూడా పాలించారు.

## ★ దేవరకొండ దుర్గం లోని కోనేరు ★

---

శివాలయానికి కొంతదూరంలో గుట్టల నడుమ ఓ పెద్ద **కోనేరు** ఉంది. అప్పట్లో ఈ కోనేరులో స్నానాలు చేసేవారు, ఈత కొట్టేవారు. కానీ, ఇప్పుడు పచ్చని పాకురుతో కొద్దిపాటి నీరే కన్పిస్తుంది. ఈ కోనేరులో స్నానం చేసి పక్కనే ఉన్న ఆంజనేయునికి నీటితో అభిషేకం చేసి పూజిస్తే మంచిదని నమ్మి అలానే చేస్తూఉంటారు. శతాబ్దాల కాలం నుండి రాతిపొరలలో ఊరుతున్న ఈ కోనేటి నీటిని తాగితే శక్తి వస్తుందని అప్పటి ప్రజల విశ్వాసం. ఈ కోనేరు ప్రకృతి అందానికి మరో పేరు అని కూడా చెప్పుకోవచ్చును.

## ★ శివరాత్రి, ఏకాదశి పర్వదినాల్లో ప్రత్యేక పూజలు ★

---

కోట సింహద్వారాలను దాటి, సుమారు 700 (ఏడు వందల) మెట్లు ఎక్కితే అసలైన రాజదుర్గం కనిపిస్తుంది. ఇక్కడే సభావేదికలు, అంతఃపురం, అశ్వశాలలు, రాజమందిరం, ధాన్యాగారాలు ఇలా అప్పటి ఎన్నో నిర్మాణాలు కనిపిస్తాయి. వీటిలో కొన్ని శిథిలావస్థలో ఉన్నాయి. ఇక అక్కడే దిగుడు బావి, గొలుసు బావి ఉన్నాయి. ఈ బావిని రాజ కుటుంబీకులు వాడేవారని ప్రతీతి. దాని ప్రక్కనే శివాలయం కూడా ఉంది. శివరాత్రి, ఏకాదశి పర్వదినాల్లో, ఇక్కడికి వచ్చే ప్రజలు శివాలయంలో మరియు రామాలయంలో ప్రత్యేక పూజలు జరుపుతూఉంటారు. శివరాత్రి రోజు శివ పార్వతుల కళ్యాణం, జాగరణ అత్యంత వైభవంగా జరుగుతాయి.

ఈ పర్వదినాలలో దేవరకొండ ప్రజలతో పాటు, చుట్టు ప్రక్కల గ్రామాల నుండి మరియు ఇతర ప్రాంతాల నుండి కూడా ఎంతో మంది జనాలు తండోపతండాలుగా వస్తారు.

---

- నిరంజన్ మొహమ్మద్.

# ★ దేవరకొండ దుర్గం, దేవతల కొండ, దేవరకొండ ★

---

ఈ దుర్గానికి అన్ని వైపులా ఎనిమిది చోట్ల ఆంజనేయ స్వామి రూపాన్ని శిలల్లో తొలిచారని చెప్పుకునేవారు. అంటే, ఆంజనేయ స్వామి ఈ దుర్గాన్ని **అష్ట-దిగ్బంధనం** చేశాడని చెప్తారు. గుట్ట ప్రాంగణములో నల్లరాయి (బసాల్ట్) తో నిర్మించిన ఓ దేవాలయం పూర్తిగా కూలిపోయిందట. ఈ దుర్గములో అతి పురాతనమైన, శిథిలమైన శివాలయము, రామస్వామి, గోపాలస్వామి దేవాలయాలున్నాయి. **యాచమనాయడు** ఈ దుర్గ నిర్మాణము చేపట్టకముందే ఈ గుట్టపై బహుశా, ఒకటో రెండో పోచమ్మ గుళ్ళు ఉండి ఉంటాయి. ఈ దుర్గ నిర్మాణం చేపట్టకముందే ఈ కొండలపై దేవాలయాలున్నాయని కూడా అంటారు. ఆ విధంగా కూడా దేవతల కొండే దేవరకొండగా నిలిచి పోయిందనవచ్చు. అందుకేనేమో, ఈ కోట **దేవరకొండ** కోటగా పిలువబడుతుంది. క్రమంగా ఈ పేరు దుర్గానికి అంచున ఉన్న గ్రామానికి (ఇప్పటి దేవరకొండ నగరానికి) ప్రాకిందేమో. ఈ దుర్గంపై ఉన్న శివాలయంలో స్థానికులు మహాశివరాత్రి, వైకుంఠ ఏకాదశి ఉత్సావాలు జరుపుతారు. దాదాపు ఒక వంద సంవత్సరాల క్రితం నుండి ఇప్పటి వరకు ఏకాదశి ఉత్సవాలు జరుపుతున్నారు.

## ★ దేవరకొండ దుర్గం లోని దొంగ బండ కైఫియతు ★

---

ఈ దుర్గంలో ఒక చోట దొంగ బండ ఉండేదట, సుమారు 20–25 అడుగుల ఎత్తులో, చిట్ట చివర కేవలం ఒకటి లేదా రెండు అడుగులు వేయడానికి మాత్రమే స్థలము ఉండేదట. శిక్షపడ్డ వారిని దాని పైకి నిచ్చెన సహాయముతో ఎక్కించి, నిచ్చెన తీసేవారట. అక్కడి నుండి క్రింద పడకుండా ఉండాలంటే, శిక్ష పూర్తయ్యేంత వరకు రెప్ప కూడా వాల్చకుండా అప్రమత్తంగా ఉండాల్సిందేనట!

## ★ దేవరకొండ దుర్గం లో నాణాలు దొరకటం ★

---

ఇప్పటికి ఈ దుర్గములో ఆ రాజుల కాలం నాటి బంగారు నాణాలు దొరుకుతున్నాయట. సాధారణంగా, వర్షాకాలంలో బంగారు నాణాలు దొరుకుతున్నాయట. ప్రతి ఏటా వర్షా కాలములో ఈ దుర్గములో బంగారు నాణాల వేట సహజమేనట. నిజానికి, పాత దేవరకొండలోని ఎన్నో కుటుంబాలు ఈ విధంగా బాగుపడ్డాయని ఒక వినికిడి.

---

- నిరంజన్ మొహమ్మద్.

## ★ దేవరకొండ దుర్గం యొక్క చెరువులు, బావులు ★

---

ఏడు కొండలను చుట్టివున్న ఈ దుర్గం శిఖర ప్రదేశం, భూమట్టానికి సుమారు 500 (ఐదు వందల) అడుగుల ఎత్తులో ఉంటుంది. దీనిలోని మొదటి ప్రాకారం 10 కి.మీ. పొడవు ఉంటుంది. మొదటి ప్రాకారానికి, రెండవ ప్రాకారానికి మధ్య కోట చుట్టూ వందల ఎకరాల వ్యవసాయ భూములున్నాయి. సమీపంలో గల **పర్వతరావు** చెర్వు, వేదాద్రి చెరువు ఆనాటి రాజులు నిర్మించినవే. ఈ చెరువుల ద్వారా నేటికీ వ్యవసాయం జరగడం విశేషమే. కానీ, నానాటికి పూడిక తీయక, నీరులేక ఈ చెరువులు కూడా కళ తప్పుతూనే ఉన్నాయి. ఈ కొండ క్రింద గల బావుల్లో **కోట్లబావి** విశిష్టమైంది. సన్నని చెలిమెలా ఉండే ఈ కోట బావి నీళ్లు తీయగా **అమృతసమానం** అనిపించేవట. ఈ నీటికోసం బిందెలు తీసుకొని గ్రామ మహిళలు రాత్రీ, పగలనకా, కనీసం 2-3 కి.మీలు నడిచి వెళ్లేవారట.

## ★ దేవరకొండ దుర్గం లోని ఖిల్లా బావి ★

---

గుట్ట ప్రాంగణములో **ఖిల్లా బావి** ఉంది. ఇది ఎప్పుడూ ఎండిపోలేదని చెప్పుకునేవారు, కాని 2013 (రెండు వేల పదమూడు) సంవత్సరము

వేసవి కాలములో ఈ బావి పూర్తిగా ఎండి పోయింది. కొద్దినెలల తర్వాతా వర్షాలు పడటంతో ఈ బావి తిరిగి నిండినది. ఇందులోని నీళ్లు చాలా తేటగా ఉంటాయి. ఈ బావి నీళ్ల రుచి పూర్వము నుంచి చెప్పుకు వచ్చినట్లుగా, నిజంగానే **'కొబ్బరి నీళ్ల'** రుచిని కలిగి ఉంటాయి, ఈ బావి నీటిని చిన్నపాటి బొక్కెనలతో చేదడానికి నాలుగు గిరకలు కూడా ఉన్నాయి.

## ★ ఖిల్లా బావి - ప్రత్యేక పరిశీలన ★

"ప్రత్యేకంగా, నేను ఖిల్లా బావిని చూడటానికి, రెండు వేల పదమూడు సంవత్సరములో, **July 19, 2013** రోజున వెళ్ళడము జరిగింది. అప్పుడు ఇందులో నీళ్లు ఏమాత్రము లేకున్నవి, పూర్తిగా ఎండిపోయి అడుగున గులక రాళ్లు మాత్రమే కనిపించినవి. మళ్ళీ నేను వర్షాలు పడిన తర్వాత **October 2, 2013** రోజున వెళ్ళడము జరిగింది. అప్పుడు ఈ బావి తేటని నీళ్లతో పూర్తిగా నిండి ఉన్నది. చూసి ఆశ్చర్య పోయాను. అంతే కాదు, స్వయానా, నేను ఈ బావి నీరు త్రాగడము కూడా జరిగింది. నిజంగాను, ఈ భావి నీరు **'కొబ్బరి నీళ్ల'** స్వభావనాన్ని కలిగి ఉన్నాయి. అది ఎలా అంటే, ఇది ఊట బావి, దీనికి అందే నీటి జల(ఊట)లో, భూగర్భ ఖనిజ లవణాలు (minerals & salts) సమృద్ధిగా ఉన్నాయి. అందువల్ల ఈ బావి నీటికి అట్టి రుచి ఉందని

చెప్పుటలో ఆశ్చర్యము లేదు. రాతి పొరలలో వివిధ రకాల ఖనిజ లవణాలు ఉంటాయి. వివిధ ప్రదేశాల్లో, వివిధ రకాల ఖనిజ లవణాలు ఉంటాయి, అన్ని చోట్ల ఒకే విధంగా ఉండవు. కాబట్టి, అక్కడి భూమి తీరును బట్టి, రాతి పొరల తీరును బట్టి, నీటికి అట్టి రుచి వస్తుంది. ఈ **ఖిల్లా బావి** లో నీరు ఉన్నప్పుడల్లా, చుట్టు ప్రక్కల ఉన్న ఎన్నో కుటుంబాల వారు ఇప్పటికి కూడా ఈ బావి నీళ్లను వాడుతున్నారు."

– పరిశీలకులు (రచయిత): నిరంజన్ మొహమ్మద్,
Devarakonda, October 2, 2013.

## ★ దేవరకొండ దుర్గం ప్రత్యేకతలు ★

---

దేవరకొండ దుర్గాన్ని చూడటం ఒక గొప్ప అనుభూతి. 7 కొండలను చుడుతూ కట్టిన శిలా ప్రాకారం, ఖిల్లాలోకి అడుగిడుతుండగానే ఎదురయ్యే ద్వారాలు, వాటిపై ఉన్న చెక్కడాలు, లోపలికి వెళ్ళగానే కూర్చోవడానికి కట్టిన నిర్మాణాలు మనల్ని గత కాలానికి తీసుకు వెళతాయి. కొండపైన, క్రింద, గుట్టలపై ఉన్న కోనేర్లు, వాటి చుట్టూ వున్న రాతి కట్టడాలతో పాటు, అక్కడి రమణీయ ప్రకృతి అందాలను చూస్తుంటే అప్పటి వారి ఆలోచనాత్మక జీవన శైలి మనల్ని అబ్బుర పరుస్తుంది.

1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మన **పూర్ణకుంభం** అందించిన ప్రత్యేక దుర్గం.

2. పద్మనాయక వెలమరాజుల, కాకతీయ సంప్రదాయాలను కాపాడిన దుర్గం. ఎన్నో చెరువులను తొవ్వి ప్రజలకు ఆదర్శప్రాయమైన పాలన అందించిన రాజ్యం.

3. దుర్గం ద్వారాలపై చెక్కిన **ధర్మచక్రం, సింహం, పూర్ణకుంభం, తాబేలు**, నంది మొదలైన చెక్కడాలు, కళావేదికల నిర్మాణాలు, అశ్వశాలలు, ఇలా దుర్గంలోని ప్రతి నిర్మాణం అలనాటి ప్రజల సంస్కృతిని, రాజ్యపాలనలోని విధివిధానాలను స్పష్టం చేస్తాయి.

4. ఏడు గుట్టలను కలుపుతూ నిర్మితమైన శిలా ప్రాకారం, కట్టడాలు, కందకాలు అన్నీ కూడా అద్భుత నిర్మాణ కౌశలానికి ప్రతీకలు.

5. ఈ **దేవరకొండ దుర్గం** శత్రుదుర్భేధ్యంగా రక్షణ ప్రాకారాలతో **అష్టదిగ్భంధనం**తో నిర్మితమైంది. ఈనాటికీ, అప్పట్లో యుద్ధ సమయంలో ఉపయోగించిన చిన్న చిన్న బురుజులు, ఫిరంగులు కన్పిస్తాయి.

---

- నిరంజన్ మొహమ్మద్.

6. **పచ్చీసు దిడ్డీ** అని పిలువబడే ద్వారంలో, సైన్యం సేద తీరడానికి ఏర్పాట్లతో పాటు, వారు ఉల్లాసంగా ఉండేందుకు పచ్చీసు, దాడీ, పులిజూదం ఆటలు గీసి ఉండటం మనం చూస్తాం. అశ్వశాలలు ప్రత్యేకంగా నిర్మితమైనాయి.

7. చెరువులు, కుంటలు, నీటి వసతుల ఏర్పాట్లతో పాటు, ఇక్కడి ప్రజలు పాడిపంటలతో విలసిల్లాలని, ఏనాడు కూడా కరువు కాటకాలు రాకుండా, అందరూ సుభిక్షంగా ఉండాలని ఎంతో పెద్ద పెద్ద ధాన్యాగారాలు నిర్మితమైనాయి.

8. రాజమందిరాలు, అంతఃపురాలతో పాటు, సంగీత సాహిత్య కళలతో ప్రజలు సంతోషంగా జీవించడం కోసం ఇక్కడ కొన్ని సభావేదికలున్నాయి. సింహ ద్వారాల పైనున్న చెక్కడాలు జాతికే గర్వంగా నిలిచాయి.

9. ఇక్కడ పలు ఆలయాల నిర్మాణాల వల్ల దైవభక్తి ప్రస్ఫుటిస్తుంది. ఇవి నేడు అప్పటి ప్రజల సంస్కృతికి అద్దం పడతాయి. నాటి **శ్రీనాథమహాకవి** ఈ దేవరకొండ దుర్గాన్ని సందర్శించి రాజులతో సన్మాన మొందారంటారు.

10. ఈ దుర్గం సువర్ణ భరితమని వెనకటోళ్ళ నమ్మకం. ఇక్కడ కొన్ని దశాబ్దాల క్రితం బాగా వానలు వచ్చినప్పుడు పారే వాననీటితో పాటు, జారే ఇసుకమట్టితో పాటు కొన్ని వెండి, బంగారు బిళ్ళలు కుండల నుండి కొట్టుకొని వచ్చేయుట. అంతేకాదు, ఈ దుర్గంలో ఒకచోట బంగారు బావి ఉందనీ ప్రతీతి.

- నిరంజన్ మొహమ్మద్.

అధ్యాయము

# 3

# దేవరకొండ దుర్గం – చరిత్ర

**రాచకొండ–దేవరకొండ వెలమలు** (క్రీ.శ.1324–1475): కాకతీయ సామ్రాజ్య పతనానంతరం నేటి **నల్లగొండ**, **మహబూబ్‌నగర్** జిల్లాల్లో వెలసిల్లిన రాజ్యమే రేచర్ల వెలమ ప్రభువుల రాజ్యం. **కాపయనాయడు**ని మరణానంతరం తెలంగాణలోని '**ముసునూరు**' రాజ్యాన్ని ఆక్రమించి మొత్తం తెలంగాణకు పాలనాధిపతులయ్యారు. వీరినే **వెలమలు** లేదా **పద్మనాయకులు** అంటారు. రేచర్ల గోత్రస్తులైన వీరి పరిపాలన కాలములో నిత్యం యుద్ధాలు జరిగినప్పటికీ సమర్థవంతమైన పరిపాలన ఫలితంగా రాజ్యం ఆర్థిక, సామాజిక రంగాల్లో అభివృద్ధి చెందడమే కాకుండా, సాంస్కృతిక రంగంలో కూడా ముందంజ వేసింది. కళా, సారస్వత పోషణలో కాకతీయుల వారసులమని అనిపించుకున్నారు.

రేచర్ల వెలమ రాజులు మొదట కాకతీయులకు **సామంతులుగా** పనిచేశారు.

## ★ రేచర్ల వెలమ రాజుల చరిత్ర ★

---

**బేతాళనాయడు**, **రేచర్ల వంశస్థాపకుడు**. ఆనాటి రైతు బృందాల్లో ప్రబలమైన వెలమ కులానికి చెందిన వ్యక్తి **బేతాళనాయడు** (చెవిరెడ్డి). ఇతను **అనుమనగల్లు** అనే గ్రామములో ఒక రైతు, ఇతని అసలు పేరు **చెవిరెడ్డి**, తండ్రి పేరు **చేయూరు పోలిరెడ్డి**. వీరి యొక్క గోత్రము పేరు **అనుమనగంటి**. ఇతని జన్మస్థలం **అనుమనగల్లు**, నేడు **ఆమనగల్లు**గా పిలవబడుతుంది, నేటి **మిర్యాలగూడ** ప్రాంతంలోని **ఆమనగల్లు** (వేములపల్లి మండలం, నల్గొండ జిల్లా). **బేతాళనాయడు** (చెవిరెడ్డి)కి నిక్షిప్తనిధి దొరకడం వల్ల అతడి ఎదుగుదల ప్రారంభమైందని **వెలుగోటివారి వంశావళి** మనకు చెబుతున్నది. అతను **బేతాళ** అనే **దుష్టశక్తి**ని ఎదుర్కొని ధైర్య సాహసాలను ప్రదర్శించినందుకు, అప్పటి ప్రజలు **బేతాళరెడ్డి** అని పిలవడము మొదలు పెట్టినారని, ఇతని వద్ద **రేచ** అనే ఒక పనిమనిషి ఉండేవాడని, అతని వల్ల **చెవిరెడ్డి**కి నిక్షిప్తనిధి దొరికిందని మరియు అతని వల్ల లాభపడినందుకు, అతనికి ఇచ్చిన ఒక మాట ప్రకారము, **చెవిరెడ్డి** తన యొక్క గోత్రాన్ని మరియు వంశం పేరును **రేచర్ల**గా మార్చుకున్నట్లుగా, అంతే కాకుండా, **రేచర్ల** అనే


పేరుతో ఒక క్రొత్త గ్రామాన్నే స్థాపించినట్లుగా, **వెలుగోటివారి వంశావళి** మనకు తేటగా  చెబుతుంది. క్రీ.శ. 1225 – 1253 మధ్యకాలంలో కాకతీయ **గణపతిదేవుడు** ఆమనగల్లు ప్రాంతానికి **బేతాళనాయడి**ని స్థానిక పాలకునిగా నియమించాడు. అప్పటి కాలంలో, రేచర్ల వెలమలు కాకతీయుల సామంతులుగా **ఆమనగల్లు**, **పిల్లలమర్రిని** పరిపాలించేవారు. ఈ విధంగా రేచర్ల వెలమలు గణపతిదేవుని పాలనాకాలంలోనూ, ఆ తరువాత అతడి కుమార్తె **రుద్రమదేవి** పరిపాలనా కాలంలోనూ వీరు ప్రముఖ స్థానాలను ఆక్రమించారు. గణపతిదేవుని కాలం నుంచి ప్రతాపరుద్రుని వరకు కాకతీయుల పాలనా వ్యవహారాల్లో ప్రముఖ పాత్ర పోషించారు. ఢిల్లీ సుల్తానుల చేతిలో కాకతీయ వంశం అంతమయ్యాక, **రేచర్ల** వెలమలు స్వతంత్ర శక్తిగా ఎదిగి సమర్థవంతమైన పాలనను అందించారు.  బేతాళనాయుడికి **దామనాయడు**, **ప్రసాదిత్య నాయడు** మరియు **రుద్రనాయడు** అనే ముగ్గురు కుమారులు ఉన్నారు. రేచర్ల వెలమ రాజులు లేదా పద్మనాయకుల చరిత్ర వీరితోనే ప్రారంభమైంది. వీరు కాకతీయుల కొలువులో సేనాధిపతులు. కాకతీయ రుద్రదేవుడి, గణపతిదేవుడి పరిపాలనా కాలంలో ప్రముఖ పాత్ర పోషించిన మలయాళ, రేచర్ల రెడ్డి నాయకులు అప్పటి రాజ్య నిర్వహణలో క్రియాశీలకంగా బాధ్యతో

పాలుపంచుకోకుండా ఆ సమయానికి కనుమరుగయ్యారు. ఈ ఖాళీని రేచర్ల వెలమ బేతాళనాయుడి ముగ్గురు పుత్రులు పూరించారు. **బేతాళనాయుడి** కుమారుల్లో, రెండోవాడైన **ప్రసాదిత్య నాయుడు, రుద్రమదేవి** యొక్క పరిపాలన ప్రారంభరోజుల్లో, అక్కడ ఆమెపై కొంతమంది రాజకుటుంబీకులు (కాకతీయ సామంతులు, సేనానిలు) సింహాసనం అధిష్టించకుండా అడ్డుకునేందుకు ప్రయత్నించారు. అతను వారిని ఓడించి ఆమెను సింహాసనం అధిష్టించడానికి అనుమతించాడు. అతని విశ్వసనీయతకు, రుద్రమదేవి చేత **కాకతీయరాజ్య స్థాపనాచార్య, రాయ పితామహంక** అనే బిరుదులను పొందాడు. మూడోవాడు **రుద్రనాయడు** గణపతిదేవుని పరిపాలనా ప్రారంభ రోజుల్లో రాజ్య సిరిసంపదలను మరియు రాజ్య వైభోగాన్ని తిరిగి స్థాపించడంలో ప్రధానపాత్ర నిర్వహించాడు. కాకతీయ రాజు రుద్రదేవుడు, అతడి సోదరుడు మహాదేవుడు యాదవ రాజులకు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో రుద్రదేవుడు మరణించాడు. ఆ తరువాత గణపతిదేవుడిని యాదవ రాజులు దేవగిరిలో బంధించారు. ఈ సమయంలో ఓరుగల్లుపై సర్దారులు తిరుగుబాటు చేసినా, రేచర్ల రుద్రనాయుడు విశ్వాసపాత్రంగా, ఇతను విదేశీ దురాక్రమణదారులను పారదోలాడు. దేవగిరి కారాగారం నుంచి గణపతిదేవుడు విముక్తమయ్యే వరకు


**రుద్రనాయడు** రాజ్యాన్ని పరిపాలించి ఆయన మెప్పు పొందాడు. **కాకతీయ రాజ్యస్థాపన భారథౌరేయడు** అనే బిరుదు పొందాడు.

రేచర్ల సోదరుల్లో, పెద్దవాడు **దామనాయుడు**. గణపతిదేవుడు తమ తండ్రి **బేతాళనాయడికి** ఇచ్చినటువంటి ఆమనగల్లు వ్యవహారాలను చక్కదిద్దడంలో శ్రద్ధగా ఎన్నో పనులు చేసాడు. అతడు **ఖడ్గనారాయణ, రాయగోయగహళ, భజబల భీమ, ప్రతిగండ భైరవ** అనే బిరుదులు పొందినట్లు **వెలుగోటివారి వంశావళి** పేర్కొంటున్నది. **దామనాయడి** కుమారుడు **వెన్నమనాయడు**, **అల్లాఉద్దీన్** కాలంలో జరిగిన ముస్లిం దండయాత్రలను ఎదిరించడంలో ప్రముఖ పాత్రను పోషించాడు. **వెన్నమనాయడు** యొక్క కుమారుడు **యెఱ్ఱదాచానాయడు**, ఇతను కాకతీయ పాలకుడు ప్రతాపరుద్రుని కాలంలో సేనాధిపతి. కాకతీయ రాజవంశం యొక్క చివరి చకవర్తి అయినటువంటి **ప్రతాపరుద్రుడు**, అప్పట్లో పాండ్యులపై దండయాత్ర చేసినప్పుడు **యెఱ్ఱదాచానాయడు** వీరోచితంగా పోరాడి కాకతీయ ప్రభువులపై తన విశ్వసనీయతను చాటుకున్నాడు. అందుకు గుర్తింపుగా, **వంచ పాండ్యదళ విభాళ, కంచి కవాటా చూరకార, పాండ్య గజకేసరి** అనే బిరుదులు పొందాడు. ఆ తర్వాతా, **యెఱ్ఱదాచానాయడు** యొక్క పెద్ద కుమారుడైన **మొదటి సింగమనాయడు**, రేచర్ల వెలమ **రాజ్య స్థాపకుడు** అయినాడు.

# ★ రేచర్ల వెలమ రాజుల వంశావళి ★




- నిరంజన్ మొహమ్మద్.




---

పై వంశావళి **కీ. శే. వెల్లాల సదాశివశాస్త్రి** గారు వ్రాసిన '**వెలుగోటి వారి వంశచరిత్రము**' నుండి గ్రహించబడినది.

# ★ పద్మనాయక సామ్రాజ్య పునాదులు ★

---

కాకతీయభానుడు ద్వితీయ ప్రతాపరుద్ర చక్రవర్తి అస్తమించడముతో సామంతులు స్వాతంత్ర్యమును ప్రకటించారు.

**అశీతివరాల సింగమనాయడు** అని బిరుదు వహించిన **రేచర్ల సింగమనాయడు** రాచకొండ యందు పద్మనాయక సామ్రాజ్యానికి పునాదులు వేశాడు.

విజయవాడ దుర్గాధికుడైన **పూసపాటి మాధవవర్మ**, క్రీ. శ.1361 లో **రేచర్ల సింగమనాయడు** యొక్క మరిది అయినటువంటి **చింతలపల్లి సింగమనాయడు**ని **జల్లేపల్లి** (ఇది ఖమ్మం పట్టణానికి సుమారు 35 కి.మీ దూరంలో ఉంది) కోటలో బంధించాడు. అయితే, అతడిని విడిపించడానికి రేచర్ల సింగమనాయడు **జల్లేపల్లి కోట**ను **ముట్టడించగా**, మాధవవర్మ, సింగమనాయడుని జయించడం దుస్సాధ్యమని తలచి, మాయ రాయబారము జరిపి, **రేచర్ల సింగమనాయడు**ని పొడిపించి **చంపించాడు**. ఈ విషయము తెలుసుకున్న **రేచర్ల సింగమనాయడి** పుత్రులగు **అనపోతానాయడు**, **మాదానాయడు** **జల్లేపల్లి** కోటకు చేరుకొని క్షత్రియ, రెడ్డి, కమ్మ, బలగాలను వెంటబెట్టుకొని **మొగులూరు** సమీపాన **చెంజెర్ల** ప్రాంతమున ఎదుర్కొని వారితో ఘోరమైన

యుద్ధము చేసి వారిని హతమార్చి తమ తండ్రికి శత్రు రక్తముతో **తిలతర్పణములిచ్చారు**. ఆ తర్వాతా, కొంత కాలమునకు ఈ సోదరులు **వినుకుర్తి** కోటను ముట్టడించి, నూటొక్క రాజుల శిరములు ఖండించి, 33 (ముప్పది ముగ్గురు) రాజులను పట్టుకొని రణదేవతను పూజించి వారిని బలిపెట్టారు.

**రాచకొండ** సామ్రాజ్య స్థాయిని అందుకొన్న తరువాత, **దేవరకొండ**ను ఉపరాజధానిగా చేసి **అనపోతానాయడు** తన సోదరుడైనటువంటి **మాదానాయడు**కి దేవరకొండ దుర్గాన్ని అప్పగించాడు. దుర్గ నిర్వహణ బాధ్యతలు తన మేన మామ అయినటువంటి **పైశాల గన్నమనాయడు**, ఆ తరువాత **పైశాల కృష్ణమనాయడు** నిర్వహించారు.

**మాదానాయడు** దేవరకొండ దుర్గానికి, దక్షిణంగా దుర్గానికి అనుకొని **మాధవపురం** అనే గ్రామాన్ని నిర్మింపజేసి అచ్చట నివసించుతూ దేవరకొండ మొదలగు ప్రదేశాలను ఎలినాడు. కాల క్రమేణా మాధవపురం కూడా విస్తరించి దేవరకొండ గానే నామాంతరం సంతరించుకున్నది. **మాధానాయడు** శ్రీశైలమునకు సోపానములను, కొంత వరకు గోపుర మండప ప్రాకారమును కట్టించాడు. **శ్రీశైలము** ఉత్తర ద్వారమైనటువంటి **ఉమామహేశ్వరము**ను కేంద్రములో అతి సుందరమైన, అతి దృఢమైన శిలా మండపముగా నిర్మింపజేశాడు.

**అనపోతానాయడు** యొక్క కుమారులు చిన్న వైయస్కులైనందున అతని తమ్ముడు **మాదానాయడు** రాచకొండ ను  పది సంవత్సరాలు పాలించాడు. ఇతని కాలములో బహమనీ సుల్తానులతో వైరం తీవ్ర స్థాయికి చేరుకున్నది. **అహ్మద్ షా మాల్వా**, గుజరాత్ యుద్ధాలలో నిమగ్నుడై ఉన్నపుడు, **మాధానాయడు** చాకచక్యంతో అంతకు ముందు చేజారిపోయిన తెలంగాణా దుర్గాలన్నింటిని స్వాధీనం చేసుకున్నాడు.

**మాధానాయడు** గొప్ప విద్వాంసుడు. క్రీ. శ.1427 లో రామాయణానికి **రాఘవీయం** అనే వ్యాఖను వ్రాసి శ్రీరామ చంద్రునికి అంకితం చేశాడు. ఇతని భార్య **నాగాంచిక**, క్రీ. శ.1429 లో **రాచకొండ** సమీపంలో **నాగ సముద్రం** అనే చెరువును నిర్మించింది. **మాదానాయడు** యొక్క పుత్రుడు ఏడవతరానికి చెందినటువంటి **పెదవేదగిరినాయడు**. **సింగభూపాలీయము** ప్రకారము **మాదానాయడు**కి ఇంకా కొంత మంది పుత్రులు ఉన్నట్లుగా తెలుస్తుంది, కానీ పూర్తి వివరాలు ఎక్కడ లేవు. **పెదవేదగిరినాయడు** దేవరకొండ ను ప్రధాన రాజధానిగా చేసుకొని, **రాచకొండ** నేలుతున్న **సింగమనాయడు**, **ధర్మానాయడు** గార్లతో కలసి **ఓరుగల్లు**, **త్రిభువనగిరి** మొదలగు రాజ్యాలను గెలిచి పాలించాడు. ఇతను **ఏకశిలానగర సమీప శాత్రవారణ్య దహన దావాలన** అనే పౌరుష నామాన్ని పొందినాడు. **పెదవేదగిరినాయడు** యొక్క ఆస్థానంలో

**రామాయణ** ఆంధ్రీకరణను **శాకల్య అయ్యలార్యుడు** పూర్తిచేశాడు. **మాధానాయడి** యొక్క మంత్రి అయిన **పోతరాజు,** అతని తమ్ముని కుమారుడు అయిన **గౌర**నకు, **సరస సాహిత్య లక్షణ చక్రవర్తి** అనే బిరుదు ఉండేది.

## ★ పద్మనాయక సామ్రాజ్యపు పేరుగాంచిన యుద్ధాలు ★

---

**పెదవేదగిరినాయడు** యొక్క జ్యేష్ఠ పుత్రుడైన **రామచంద్రనాయడు బండికనుమ** దగ్గర అనేక కన్నడ సర్దారులను ఓడించాడు. కర్నూలు రాజ్యములో ప్రవేశించి దేశాన్ని కొల్లగొట్టాడు. చివరకు బుక్కరాయల చేతిలో ఓడిపోయాడు. అతని సోదరుడు **కుమార మాదానాయడు దేవరకొండ** రాజధాని మీదికి దండెత్తి వచ్చిన **యెఱ్ఱకృష్ణరాయడు**ని ఓడించాడు. **వలికొండ దుర్గం** పై దండెత్తి దానిని ఆక్రమించుకున్నాడు. ఈ **కుమార మాదానాయడు**కి ముగ్గురు పుత్రులు, వారిలో జ్యేష్ఠ పుత్రుడైన **సురానాయడు** అనేక యుద్ధాల్లో గెలిచాడు.

క్రీ. శ.1419 లో ద్వితీయ పుత్రుడైన **కుమార వేదగిరినాయడు** ధరణి కోటను ముట్టడించి కొండవీటి రాజైన **పెదకోమటి వేమారెడ్డి** సోదరుడగు **మాచారెడ్డిని** వధించి అతని బొమ్మను **తమ్మపడిగె**లో ధరించాడు.

శత్రు రాజుల స్థానం తమ యొక్క పాదాల దగ్గర ఉంటుందని, అవమానించేందుకు ఆ నాటి రాజులు ఈ విధంగా చేసేవారు. ఈ సంగతి **పెదకోమటి వేమారెడ్డి** విని, వెంటనే దేవరకొండ దుర్గానికి దండెత్తి వచ్చి, యుద్ధము చేసి, **కుమార వేదగిరినాయడు**ని చంపి అతని ఆకృతిని తన తమ్మపడిగెలో చిత్రీకరించుకున్నాడు.

క్రీ.శ.1420లో **కుమార వేదగిరినాయడి** తమ్ముడు **లింగమనాయడు** ఈ అవమానాన్ని సహించలేక, **రాచకొండ** నేలుతున్న రెండవ **అనపోతనాయడు**తో కలిసి, **కొండవీటి**పై దండెత్తి, యుద్ధము చేసి, **పెదకోమటి వేమారెడ్డి**ని చంపి, **దేవరకొండ** దుర్గానికి తీసుకువచ్చి, కోట ద్వారము యందు వ్రేలాడదీసినారు. అతని రూపమును **లింగమనాయడు** తన యొక్క తమ్మపడిగెలో ధరించడమే కాకుండా **పెదకోమటి వేమారెడ్డి** వంశవిరుద్ధముగా ప్రసిద్ధి గాంచిన **నందికంత పోతరాజు** అనే ఖడ్గాన్ని (కత్తిని) తెచ్చుకున్నాడు.

ఈ సంఘటన తర్వాతా, రెడ్డి రాజుల యొక్క సామ్రాజ్యము రాజకీయ దృష్టాంతంలో లేకుండా అదృశ్యమైపోయింది.

---

- నిరంజన్ మొహమ్మద్.



తమ్మపడిగె అంటే, మోకాళ్ళ క్రిందికి వ్రేలాడేటట్టుగా
నడుముకు కట్టుకునే వస్త్రము.

# ★ శ్రీనాథమహాకవి రాయబారిగా దేవరకొండ దుర్గానికి వచ్చుట ★

---


**శ్రీనాథమహాకవి** దేవరకొండ పాలకుడైన **లింగమనాయడు**ని దర్శించి, **దేవరకొండ** దుర్గమందు అక్కడి సారస్వత (సాహిత్యం) ప్రియులకు **లింగమనాయడు** సైన్యము యొక్క ధైర్య సాహసాలను, గొప్పతనాన్ని, శౌర్యాన్ని పొగుడ్తూ చెప్పిన పద్యాల్లో మచ్చుకు కొన్ని:

ఉ. అంచిత రాయరావుబిరు ! దాంకము రాజులఁ గొట్టి యందెఁ గీ
లించిన మాదభూవిభుని ! లింగనృపాలున కొప్పుగాక గ
ర్వించిన నీకుఁ జొప్పడునె ! వేమరు నల్లయ వేమరెడ్డి పో
కొంచెపుఁ దమ్మతిండి తిను ! కూళకు[1] సింహతలాట మేటికిన్.

ఉ. భూపవరుండు మాదనృప ! పుంగవులింగన రత్ననూపుర
స్థాపితులైన రాజకుల ! సంఘము లల్లయవేము నండ్రు నీ[2]
వేపున లజ్జ పోవిడిచి ! యేటికి వచ్చితి తమ్మగుర్లతోఁ
గాఁపాన నీవు నందెఁ బద ! కైకొను నుల్లట నొక్క చెంగటన్.[3]

---

- నిరంజన్ మొహమ్మద్.



శ్రీనాథుడు (క్రీ.శ.1365–1441), 15వ శతాబ్దికి చెందిన తెలుగు కవి.

ఈయన 'దివ్యప్రబంధన' శైలికి ఆదరణ కల్పించాడు.

ఇతనికి 'కవిసార్వభౌముడు' అనే బిరుదు ఉంది.

ఉ. ఆజిముఖాతి[4] భీతులగు ! నల్లవేమన వీరభద్రుడున్
రాజకులాభిరామ రన ! రాఘువ లింగన్నృపాలా నీమహా
రాజధాపాత్రఁ ధమ్మఁ దిని ! రాజ్యము నిల్పిరి యింక నే మనన్
రాజమహేంద్రాదుర్గములు ! రాజులు గైకొనకుండఁ జాతురే.

ఉ. వాదులువాద[5] విద్యల సు ! వర్ణముగాంచుట యద్భుతంబె యీ
మాదాయ లింగశాలి గలి ! మంబుగ నల్ల యవీరభద్రుఁడున్
వాదము చేసి దేహము సు ! వర్ణమయంబుగ వాని యందియన్
ఖేదము దక్కి యండు[6] దల! క్రిందయి వ్రేలుచు విఙ్ఞవీఁగుచున్.

ఉ. బల్లరగండలింగ విభు ! పాదమునందుఁ బసిండియందె తా
ఘుల్లరు ఘుల్లు ఘుల్లు రన ! ఘుల్లని మ్రోయఁగ భీతి గుండియల్
ఝల్లురు ఝల్లు ఝల్లు రన ! ఝల్లన నల్లలనాడు చుందు రా
యల్లయరెడ్డి వేముఁడును ! నాతనితమ్ముఁడు వీరభద్రుఁడున్.

---

1. A. B. తినగూటకు;
2. " వేమ నేంద్రదా
3. " కాపాననీవునందె పదకైకొని అల్లటనొక్కి చంగటన్
4. " ఆజిమఖాది
5. " వాదలలువాడ
6. " యుండి

శ్రీనాథమహాకవి రచించినటువంటి ఆ పద్యములు 'వెలుగోటివారి వంశావళి' నుండి గ్రహించబడ్డాయి. పేజీలు: 41, 42 – పద్య సంఖ్యలు: 114, 115, 116, 117, 118.

A. B. = మూల ప్రతులు

---

– నిరంజన్ మొహమ్మద్.

**పెదకోమటి వేమారెడ్డి** సంహారముతో పద్మనాయక రాజులను జయించుట సాధ్యము కాదని తలచిన రెడ్డి రాజులు తమ ఆస్థాన విధ్వాసుడు, మహాకవి అయిన **శ్రీనాథుడి**ని పద్మనాయక ప్రభువుల దగ్గరికి రాయబారిగా పంపారు. కవిసార్వభౌముడైన **శ్రీనాథుడు** సాహితీ పక్షపాతులైన దేవరకొండ సామ్రాజ్యాధిపతిని మెప్పించి **నందికంత పోతరాజు** అనే ఖడ్గాన్ని (కత్తిని) తీసుకునివెళ్ళినాడు.

**శ్రీనాథమహాకవి, దేవరకొండ దుర్గానికి ఎప్పుడు వచ్చాడు?**

క్రీ.శ.1420 లో **పెదకోమటి వేమారెడ్డి** సంహారము తర్వాతా, అతని కొడుకు అయినటువంటి **రాచ వేమారెడ్డి**, **కొండవీడు**కు రాజు అయి, క్రీ.శ.1424 వరకు పరిపాలించాడు. అప్పుడు, తన తండ్రి యొక్క **నందికంత పోతరాజు** అనే ఖడ్గాన్ని తిరిగి పొందాలనే కోరికతో **శ్రీనాథమహాకవి**ని **దేవరకొండ** దుర్గానికి రాయబారిగా పంపడము జరిగింది. అంతే కాకుండా, **శ్రీనాథమహాకవి, కొండవీడు** పతనము కాకముందే, **దేవరకొండ** దుర్గాన్ని సందర్శించినట్లుగా **వెలుగోటివారి వంశావళి** చెబుతుంది. కానీ, ఖచ్చింతంగా ఎప్పుడు సందర్శించాడో ఆధారాలు లేనట్లుగా కూడా చెపుతుంది. అంటే, **శ్రీనాథమహాకవి దేవరకొండ** దుర్గానికి **క్రీ.శ.1420** నుండి **క్రీ.శ.1424**, ఆ మధ్య కాలములో వచ్చినట్లుగా, మనకు స్పష్టముగా తెలుస్తుంది.

తెలుగు సాహిత్యంలో క్రీ.శ.1400 నుండి 1500 వరకు **శ్రీనాథ యుగము** అంటారు. ఈ యుగాన్ని తెలుగు సాహిత్యంలో ఒక సంధి యుగంగా భావింపవచ్చును. అప్పటి యుగకర్త అయిన **శ్రీనాథుడు** మహాపండితుడు, వీరు కొండవీటి ప్రభువు సర్వజ్ఞ సింగభూపాలుని ఆస్థాన కవి, విద్యాధికారి, వ్యవహోర్త, కార్యనిర్వాహక నిపుణుడు. ఇతనికి **కవిసార్వభౌముడు** అనే బిరుదు ఉంది. మూడుమార్లు దేశాటనము చేసి శాస్త్ర జ్ఞానమునకు లోకజ్ఞతను జోడించాడు. **శ్రీనాథుడు**, **డిండిమభట్టు** అనే పండితుని వాగ్యుద్ధంలో ఓడించి అతని కంచుఢక్కను పగుల గొట్టించినాడు. భీమ ఖండము, కాశీ ఖండము, మరుత్తరాట్చరిత్ర, శృంగార నైషధము, పల్నాటి వీరచరిత్ర, హర విలాసము, క్రీడాభిరామము, శివరాత్రి మహాత్మ్యము మొదలగు గొప్ప రచనలు చేశాడు.

## ★ తొలిసారిగా దేవరకొండ దుర్గంపై ముట్టడి ★

---

క్రీ. శ. 1417–1420 మధ్య ప్రాంతంలో **కుమార వేదగిరినాయుడు ధరణికోట** పై యుద్దానికి వెళ్లి **పెదకోమటి వేమారెడ్డి** తమ్ముడైన **మాచ రెడ్డిని** వధించాడు. ఇందుకు ప్రతీకారంగా శత్రు రాజులు **దేవరకొండ**

పైకి దండెత్తి వచ్చి **కుమార వేదగిరినాయడు**ని దేవరకొండ దుర్గంలో వధించారు. **దేవరకొండ దుర్గం** దెబ్బ తినడం ఇదే ప్రథమం.

అప్పుడు **కుమార వేదగిరినాయడు**ని చంపినందుకు ప్రతీకారంగా అతని సోదరుడు **లింగమనాయడు** మరియు **రాచకొండ** యొక్క **అనపోతానాయడు** వీరు ఇద్దరు కలిసి **కొండవీటి** పై దండెత్తి **పెదకోమటి వేముని** వధించారు. ఇక్కడ చెప్పుకో దగ్గ విషయము ఏమిటంటే, "**దేవరకొండ**, **కొండవీడు** లాంటి **అభేద్యమైన** ఈ రెండు దుర్గాలను శత్రు రాజులు అంత సులభముగా ఎలా ముట్టడించగలిగారు?" – అన్నదే అసలు విషయము.

1. "ఈ కోటలను శత్రు రాజులు ఆక్రమించుకొనియుండి ఉంటే వాటిని వదిలేశారా?" లేదా, "ఆయా కోటల బైట జరిగిన యుద్దాలలో ఆయా రాజులు చనిపోయినప్పటికీ ఆయా కోటలను స్వాధీనము చేసుకోలేక పోయారా?" లేక,
2. "అప్పటి వరకు ఈ కోటలు అంత దుర్భేద్యముగా నిర్మించబడి ఉండలేదా?"

అన్న ప్రశ్నలకు జవాబులు మనము ఊహించ వలసిందే తప్ప ఇప్పుడు చెప్పడం చాలా కష్టం. ఎందుకంటే, ఖచ్చితమైన ఆధారాలు మనకు ఇంకెక్కడా లేవు కాబట్టి.

# ★ స్వతంత్ర పద్మనాయక రాజ్యం అస్తమించడం ★

---

క్రీ. శ. 1433 – 1438 మధ్య కాలములో **బహమనీ సుల్తానులు** మెదక్, వరంగల్, భువనగిరి కోటలను ఆక్రమించుకున్నారు, ఒక్క **దేవరకొండ** దుర్గాన్ని తప్ప మిగతా రేచర్ల వెలమ రాజుల సామ్రాజ్యము బహమనీ సుల్తానుల అధీనములో ఉన్నది.

క్రీ. శ. 1456-61 ప్రాంతములో, **సుల్తాన్ హుమాయూన్** యొక్క సేనాని **ఖాజా ఖాన్** మరియు **నిజాం-ఉల్-ముల్క్** ఈ **దేవరకొండ** దుర్గాన్ని ఆక్రమించ ప్రయత్నించగా, అప్పుడు కళింగ రాజైన **కపిలేశ్వర గజపతి** (గజపతి కపిలేంద్ర దేవ, Gajapati Kapilendra Deva) సహాయముతో బహమనీ సుల్తానులను ఓడించడమే కాకుండా, అంతకు ముందు ఓడిపోయిన **రాచకొండ, త్రిభువనగిరి, ఓరుగల్లు** మొదలగు దుర్గాలన్నింటిని **పద్మ నాయకులు** తిరిగి గెలుచుకున్నారు.

– చరిత్రకు ఇతర ఆధారాలు: Page: 58; # 1

**గజపతి కపిలేంద్ర దేవ** మరణము తర్వాతా, **బహమనీ సుల్తాన్ మహమ్మద్ షా** (Muhammad Shah III Lashkari) క్రీ. శ. 1470 నుండి క్రీ. శ.1475 నాటికి తెలంగాణను గోల్కొండతో సహా

పూర్తిగా వశపరుచుకున్నాడు. **దీనితో స్వతంత్ర పద్మనాయక రాజ్యం పూర్తిగా అస్తమించింది.**

– చరిత్రకు ఇతర ఆధారాలు: Page: 58; # 2

## దేవరకొండ దుర్గం కృష్ణదేవరాయల ఆధీనంలోకి

క్రీ. శ. 1504–1529 మధ్య కాలములో విజయనగర రాజైన **కృష్ణదేవరాయలు రాచకొండ, దేవరకొండ** ప్రాంతాలను గెలిచి **రాచకొండ**లో తన ప్రతినిధి **వెంకటనాయకుడి**ని ఉంచాడు.

– చరిత్రకు ఇతర ఆధారాలు: Page: 58; # 3

## దేవరకొండ దుర్గం కుతుబ్ షాహీల ఆధీనంలోకి

దేవరకొండ దుర్గం, క్రీ. శ. 1529 లో **కృష్ణదేవరాయల** మరణము తర్వాత **కుతుబ్ షాహీల** ఆధీనములోనికి వచ్చింది.

– చరిత్రకు ఇతర ఆధారాలు: Page: 58; # 4

## దేవరకొండ దుర్గం మొగల్ ప్రభువుల ఆధీనంలోకి

**దేవరకొండ దుర్గం** ఆ తర్వాత, డెక్కన్ లో భాగంగా క్రీ. శ. 1687 లో కుతుబ్ షాహీలను ఓడించిన మొగల్ ప్రభువుల అధీనములోనికి వచ్చింది.

– చరిత్రకు ఇతర ఆధారాలు: Page: 58; # 5

**మొగల్** బాదుషా **మహమ్మద్** యొక్క వజీరైనా **నిజాం ఉల్-ముల్క్** ఢిల్లీ పరిస్థితులతో విసుగెత్తి, తిరిగి వచ్చి **హైదరాబాద్** రాజధానిగా స్వాతంత్ర్యం ప్రకటించుకొని, క్రీ.శ. 1725 లో **అసఫ్ జాహీల** పాలనకు నాంది పలికాడు.

– చరిత్రకు ఇతర ఆధారాలు: Page: 59; # 6

## ★ తన ఔన్నత్యాన్ని కోల్పోయిన దేవరకొండ దుర్గం ★

---

**దేవరకొండ దుర్గం** వెలమ రాజుల పాలన తర్వాత, ఎన్ని చేతులు మారినా తన పూర్వపు ఔన్నత్యాన్ని, విశిష్టతను, ప్రాముఖ్యతను తిరిగి పుంజుకోలేకపోయింది. ఈ దుర్గాన్ని గెలిచిన రాజుల ప్రతినిధులు మాత్రమే ఇక్కడున్నారు తప్ప అసలు రాజులు ఎప్పుడు ఇక్కడ

ఉండలేదు. వెలమ రాజుల చేతుల నుండి ఈ దుర్గం జారిపోయాక దేవరకొండ దుర్గం తన ప్రాముఖ్యతను పూర్తిగా కోల్పోయింది.

ఉదాహరణకు: **ఇబ్రహీం కులీ కుతుబ్ షా** ఈ దుర్గాన్ని తన పెద్ద కుమారుణ్ణి బందీగా ఉంచడానికి వాడుకున్నాడు. అంటే, దేవరకొండ దుర్గం స్థాయి అంతకు దిగజారిపోయింది అన్న మాట.

## ★ పద్మనాయక రాజ్యం అస్తమించిన తర్వాతా ★

---

**పద్మనాయక రాజ్యం అస్తమించిన తర్వాతా**, 9వ (తొమ్మిదవ) తరమునాటి **లింగమనాయడు**, తురకలతో యుద్ధము చేసి వారి వశములోనున్న 32 (ముప్పై రెండు) దుర్గములను జయించాడు. **రాజమహేంద్రవర** ప్రభువులను మరియు **విజయనగర** ప్రభువులను జయించాడు. **లింగమనాయడు** యొక్క పుత్రుడు **పర్వతనాయడు**.

10వ (పదవ) తరమువాడు, **పర్వతనాయడు,** ఇతని పేరు మీదనే, బహుశా ఇతనే త్రవ్వించిన **పర్వతరావు చెరువు** దేవరకొండ ప్రక్కనే ఉంది. **పర్వతనాయడు** యొక్క పుత్రుడు **కుమార లింగమనాయడు**.

11వ (పదకొండవ) తరమువాడు, **కుమార లింగమనాయడు**.

12వ (పన్నెండవ) తరములో **ధర్మానాయడు, ఎఱ్ఱసురానాయడు, నల్ల సురానాయడు** ఉన్నారు. అయితే, వీరు ఏ శాఖలోని వారనే వివరాలు తెలియడము లేదు, కాని వీరిలో **ధర్మానాయడు, ఎఱ్ఱసురానాయడు** దేవరకొండ ప్రాంతాన్ని ఏలారు. **నల్ల సురానాయడు** తత్సంతతి వారు మరియు **మైలవరం** జమీందారు, వారందరు **సురానేని** వారని పిలువబడుచున్నారు.

13వ (పదమూడవ) తరమువారు, **మాధవనాయడు** మరియు **యాచమానాయడు**. మాధవనాయడు పుత్రుల వివరాలు లేవు, కాని **యాచమానాయడు**కి ఒక పుత్రుడు ఉన్నాడు అతని పేరు **చిన్న సింగమనాయడు**. వీరు **దేవరకొండ** మొదలు దక్షిణమున ఉన్న కృష్ణ వరకు పాలించారు. **మాధవనాయడుని** సంతతి వారు **జటప్రోలు** (**Jatprole**, Pentlavelli Mandal, Nagarkurnool District.) ను రాజధానిగా పాలించారు. వీరు **సురభి** వారని పిలువబడుతున్నారు.

ఈ విధంగా, 13వ (పదమూడవ) తరమునాటి **యాచమానాయడు** యొక్క సంతతి **వెలుగోటివారి వంశావళి** లో పేర్కొనబడింది.

14వ (పద్నాలుగవ) తరమువాడు, **చిన్న సింగమనాయడు**. ఇతడు పైన పేర్కొన్న **యాచమానాయడు**ని కుమారుడు.

15వ (పదిహేనవ) తరమువాడు **నిర్వాణరాయడు**, ఇతడే **పెద రాయడు** (ఇతనికి ఉన్న మరొక పేరు) అని పిలువబడే వాడు. ఇతడు పైన పేర్కొన్న **చిన్న సింగమనాయాడు**ని కుమారుడు. **దేవరకొండ** ప్రాంతమును వదిలి **వెలుగోడు** రాజ్యమును సాధించి అచ్చటనే నివసిస్తూ పాలించాడు. ఈ శాఖవారే ఈ నాటి **వేంకటగిరి సంస్థానం** వారుగా పిలువబడుచున్నారు..

అదేవిధంగా, 24వ (ఇరువై నాల్గవ) తరము వరకు కూడా **రేచర్ల వెలమ రాజుల** వంశావళి, **వెలుగోటివారి వంశావళి** లో తేటగా పేర్కొనబడినది. వారి యొక్క పేర్లతో సహా, కాని వీరెవ్వరు గొప్పగా ఏమి సాధించలేదు.

## ★ ఒక గోల్కొండ నవాబు సేనాని 12 (పన్నెండు) సార్లు యుద్ధానికి వచ్చిన కైఫియతు ★

---

అయితే, దేవరకొండలో పూర్వం పనిచేసిన ఒక తహసీల్దారు వ్రాసిన కైఫియాతు ప్రకారం దేవరకొండ దుర్గములో నివసించి రాజ్యము చేసిన రాజులు: 1. **యాచమనాయడు**, 2. **మాధవరావు**, 3. **పర్వతరావు** 4. **వేదాద్రిరావు**, 5. **వెంకటప్రతాప సూర్యరావు**, 6. **ధర్మారావు**, 7. **మాధవరావు**, 8. **లక్ష్మారావు** లని తెలియుచున్నది. ఈ చివర

పేర్కొన్న **మాధవరావు, లక్ష్మారావులు** 15వ శతాబ్దమున ఉన్నవారు. వీరి కాలమున అప్పుడున్న గోల్కొండ నవాబు యుద్ధమునకు వచ్చి పశ్చిమ దిక్కున ఉన్న **ముదిగొండ** అను గ్రామము సమీపాన నివసించి కొన్ని దినములు యుద్ధము చేసి సాధింపజాలక మరలిపోయి, మరికొన్ని దినములకు యుద్ధ సన్నద్ధుడై వచ్చాడట.

ఈ విధంగా పన్నెండు సంవత్సరాలు అప్పుడప్పుడు యుద్ధమునకు వస్తూ ఒకసారి మరలి పోకుండా ఉండగా, **మాధవరావు** కు తన ఇష్టదైవము స్వప్నములో వచ్చి "**నీకిక మీదట ఈ కోటలో మేలు జరుగదని**" చెప్పగా ఆ **మాధవరావు** దిగివచ్చి నవాబుగారి నజరు పట్టుకొని, మొఖంలో చూస్తూ ఎదుటికి పోగా, అప్పుడు నవాబు హర్షించి ఇలా అన్నాడట, "**నీ కోట శత్రు రాజులకు అభేద్యమైనది, నీవు మిగుల పరాక్రమ శాలివి. నీ కోటలో నీవు సుఖముగా ఉండు.**" అని చెప్పగా, అందుకు మాధవరావు అంగీకరించక ఇలా అన్నాడట, "**నేను విసర్జించి వచ్చిన కోటలో మరల తిరిగి ప్రవేశించను.**" అని మనవి చేసి స్థలాంతరములో కొంత రాజ్యము నేలుచు అచ్చటనే నివసించేవాడట.
నవాబుగారు సైన్యముతో నివసించిన ప్రాంతములో ఒక మైలు వెడల్పున గోరీలున్నాయట. ఈ కైఫియతు హజారి యగు **తిరుమలరావు** దగ్గర

మరియు అక్కడి తాలూకా కచేరీలోను ఉన్నదని వెలుగోటి వారి వంశచరిత్రములో **కీ.శే. వెల్లాల సదాశివశాస్త్రి** గారు వ్రాశారు.

## ★ వెలమ సర్దారులు, హజారీలు, జాగీరులు ★

---

రేచర్ల వారు దేవరకొండలో రాజ్యము చేయుచుండగా వారివద్ద తొమ్మండుగురు వెలమ సర్దారులు ఉండేవారు. వీరికి రేచర్ల వారిచ్చిన జాగీర్లు క్రీ.శ.1911 వరకు కూడా ఆ సర్దారుల కుటుంబాల వారు అనుభవిస్తూనే ఉన్నారని, **కీ.శే. వెల్లాల సదాశివశాస్త్రి**గారు వ్రాశారు. వీరిలో **జూపల్లి** వారు **వెంకటంపేట**లోనూ, **వేనేపల్లి** వారు **కొప్పోలు**లోనూ, **కటికనేని** వారు **గణపురము**లోనూ, **మునుగోటి** వారు **నడికుడి**లోనూ, **గుమ్మడపు** వారు **గణపురము**, **నిడిగల్లు** మొదలగు వానిలో, **కొత్త** వారు **గోనెపల్లి**లోనూ ఉండేవారు. వీరిలో కొందరి దగ్గర **రేచర్ల** వారి సన్నద్ధులు (పురాతన లిఖితపూర్వక పత్రములు) ఇప్పటికి ఉన్నాయని శాస్త్రి గారు వ్రాసారు. వీరుగాక, పూర్వము రేచర్ల వారు దేవరకొండ దుర్గానికి దుర్గ రక్షకులుగా ఉంచిన వారు తొమ్మండుగురు. వీరినే ఖిల్లా హజారీలానేవారు. వీరిలో వివిధ కులాల వారు, మరియు వీరిలో ఇద్దరు తురుకలు కూడా ఉండేవారు. వీరికి గూడా రేచర్ల వారు **దేవరకొండ, చెన్నారం, గడియ గౌరారం, ఇదంపల్లి, గొట్టిముక్కల,**

**పాల్వాయి, మల్లాపురము, తిరుమలగిరి** అనే తొమ్మిది జాగీర్లను ఇచ్చారు. దేవరకొండ దుర్గాన్ని, ఈ సర్దారులు, హజారీలు, వేలకొలది సైనికులు ప్రభు భక్తితో, సహనంతో రక్తమాంసాలను ధారబోస్తూ ఏండ్ల తరబడి కాపాడారు. నేడు మనము ఆయా ఈనాముల పేర్లు, జాగీర్ల పేర్లు విన్నపుడు గానీ, వాటికి సంబంధిచిన వారసులను చూసినప్పుడు గానీ, మన మనసు **తళుక్కుమనక** మానదు, **దేవరకొండ దుర్గం చరిత్ర** గుర్తురాక మానదు.

– సమాప్తం.


# దేవరకొండ దుర్గం - ఛాయాచిత్రాలు
# ( PHOTO GALLERY )

**NOTE/గమనిక**

రచయిత అనుమతి లేకుండా ఇందులోని చిత్రాలను మరెక్కడా వాడకూడదు, ఇవన్నీ కూడా రచయిత పేరున 'కాపీరైట్'(Copyrighted) చేయబడినవి.

Copyright © Niranjan Mohammed.

NOTE/గమనిక:- రచయిత అనుమతి లేకుండా ఇందులోని చిత్రాలను మరెక్కడా వాడకూడదు, ఇవన్నీ 'కాపీరైట్' చేయబడినవి. Copyright © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** యొక్క గంభీరమైన రెండవ ప్రాకారము.
శత్రుదుర్భేద్యమైన కోట నిర్మాణము. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** యొక్క **ప్రధాన ముఖద్వారము** (మొదటి సింహద్వారం).

దీనికి పై భాగాన ఉన్న **ధర్మచక్రము**, ఇరువైపులా రెండు **హంసలు**, అదేవిధంగా పై భాగాన ఇరువైపులా రెండు **సింహాలు** మరియు ఇరువైపులా బాజుల పై క్రింది భాగాన **పూర్ణకుంభం** (పూర్ణకలశం) చెక్కబడి ఉన్నాయి.

– Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** యొక్క ముఖద్వారము (మొదటి సింహద్వారం) పై రెండు **హంసలతో** చెక్కబడి ఉన్న **ధర్మచక్రము**, ఈ మొదటి ద్వారానికి ఇరువైపులా రెండు **సింహాలు** కూడా చెక్కబడి ఉన్నాయి.

– Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** యొక్క ముఖద్వారము (మొదటి సింహద్వారం) పై ఇరువైపులా రెండు **సింహాలు** చెక్కబడి ఉన్నాయి.

– Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** యొక్క ముఖద్వారము (మొదటి సింహద్వారం) పై క్రింది భాగాన ఇరువైపులా **పూర్ణ కుంభం (పూర్ణ కలశం)** చెక్కబడి ఉన్నాయి.

– Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** యొక్క ముఖద్వారము (మొదటి సింహద్వారం) పై, మనకు, తల పై భాగాన మచ్చున చెక్కబడి ఉన్న మూడు **ధర్మచక్రాలు** మరియు రెండు **చేపలు**.

– Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** యొక్క ముఖద్వారము (మొదటి సింహద్వారం) దాటిన తర్వాతా 'Z' ఆకార ప్రాంగణములో, దుర్గం కాపలా స్థావరం పై భాగాన చెక్కబడి ఉన్న **ధర్మచక్రం** మరియు రెండు **సింహాలు**.

– Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** యొక్క ముఖద్వారము (మొదటి సింహద్వారం) దాటిన తర్వాతా 'Z' ఆకార ప్రాంగణములో ఒక ప్రక్క గోడకు పై భాగాన చెక్కబడి ఉన్న **ధర్మచక్రం** మరియు **సింహాలు**. – Photography 2013 © Niranjan Mohammed.




రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** యొక్క ముఖద్వారము (మొదటి సింహద్వారం) దాటిన తర్వాతా 'Z' ఆకార ప్రాంగణములో దుర్గం కాపలా స్థావరం పై భాగాన చెక్కబడి ఉన్న **ధర్మచక్రం** మరియు **సింహాలు**. – Photography 2013 © Niranjan Mohammed.




రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** యొక్క ముఖద్వారము (మొదటి సింహద్వారం) దాటిన తర్వాతా 'Z' ఆకార ప్రాంగణములో రెండవ సింహద్వారము పై చెక్కబడి ఉన్న **ధర్మచక్రం** మరియు **సింహాలు**. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన దేవరకొండ దుర్గం యొక్క మూడవ ద్వారము పై ఇరువైపులా చెక్కబడి ఉన్న **పూర్ణకుంభం** (పూర్ణకలశం) మనము గమనించవచ్చును. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** యొక్క మూడవ సింహ ద్వారము పై ఇరువైపులా క్రింది భాగాన చెక్కబడి ఉన్న **పూర్ణకుంభం** (పూర్ణకలశం). – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** (ఖిల్లా గుట్ట) యొక్క ప్రాంగణములో ఉన్న **ఖిల్లా బావి.** నేడు వేసవిలో ఈ బావి పూర్తిగా ఎండి పోతుంది.

– Photography 2013 © Niranjan Mohammed.




రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** (ఖిల్లా గుట్ట) ప్రాంగణములో ఉన్న **ఖిల్లా బావి.**
నేడు వేసవిలో ఈ బావి పూర్తిగా ఎండి పోతుంది. నీళ్లు చేదడానికి దీనికి నాలుగు గిరకలు ఉన్నాయి.
Photo: **July 19, 2013**. – Photography 2013 © Niranjan Mohammed.




రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** (ఖిల్లా గుట్ట) ప్రాంగణములో ఉన్న **ఖిల్లా బావి.**
నేడు వేసవిలో ఈ బావి పూర్తిగా ఎండి పోతుంది. నీళ్లు చేదడానికి దీనికి నాలుగు గిరకలు ఉన్నాయి.
Photo: **July 19, 2013**. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** (ఖిల్లా గుట్ట) ప్రాంగణములో ఉన్న **ఖిల్లా బావి.**
వర్షాకాలంలో వానలు పడ్డ తర్వాతా ఈ **బావి** పూర్తిగా నీళ్లతో నిండుతుంది. నీళ్లు చేదడానికి దీనికి నాలుగు గిరకలు ఉన్నాయి.
Photo: **October 02, 2013**. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** (ఖిల్లా గుట్ట) ప్రాంగణములో ఉన్న **ఖిల్లా బావి.**
వర్షాకాలంలో వానలు పడ్డ తర్వాతా ఈ **బావి** పూర్తిగా నీళ్లతో నిండుతుంది. నీళ్లు చేదడానికి దీనికి నాలుగు గిరకలు ఉన్నాయి.
Photo: **October 02, 2013**. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** యొక్క గంభీరమైన రెండవ ప్రాకారము.
శత్రుదుర్భేద్యమైన కోట నిర్మాణము. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** యొక్క గంభీరమైన రెండవ ప్రాకారము.
శత్రుదుర్భేద్యమైన కోట నిర్మాణము. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** యొక్క గంభీరమైన రెండవ ప్రాకారము.
శత్రుదుర్భేద్యమైన కోట నిర్మాణము. – Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** లోని ఒక బురుజు.

శత్రుదుర్భేద్యమైన కోట నిర్మాణము. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** యొక్క నాల్గవ  సింహద్వారము.  దీనిని దుండగులు ధ్వంసం చేయడం జరిగింది.

దీనికి పై భాగాన **ధర్మచక్రము**, ఒక వైపు **సింహము** మరియు ఇరువైపులా బాజుల పై క్రింది భాగాన **పూర్ణకుంభం** (పూర్ణకలశం) చెక్కబడి ఉన్నాయి.

– Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** యొక్క
ఐదవ సింహద్వారము.

దీనికి పై భాగాన **ధర్మచక్రము**, ఒక వైపు **సింహము** మరియు ఇరువైపులా
బాజుల పై క్రింది భాగాన **పూర్ణకుంభం** (పూర్ణకలశం) చెక్కబడి ఉన్నాయి.

– Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన దేవరకొండ దుర్గం యొక్క
ఐదవ సింహద్వారము లోపలి భాగము. – Photography 2013 © Niranjan Mohammed.



రాయికీ రాయికీ మధ్య దాదాపు చీమలు కూడా దూరడానికి సందులేని విధంగా శిలా ఫలకాలతో కట్టబడిన **దేవరకొండ దుర్గం**.
ఇవన్నీ చూసి ఆలోచిస్తే మనకే ఆశ్చర్యమేస్తుంది. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** లోని ఒక బురుజ అందాలు.
శత్రుదుర్భేద్యమైన కోట నిర్మాణము. – Photography 2013 © Niranjan Mohammed.




రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** పై ఉన్న ఒక **దిగుడు బావి.** వేసవిలో ఈ బావి పూర్తిగా ఎండి పోతుంది, వానలు పడ్డ తర్వాతా ఇందులోకి నీళ్లు వస్తాయి. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** పై ఉన్న ఒక **దిగుడు బావి.** వేసవిలో ఈ బావి పూర్తిగా ఎండి పోతుంది, వానలు పడ్డ తర్వాతా ఇందులోకి నీళ్లు వస్తాయి. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** పై ఉన్న ఒక **దిగుడు బావి.** వేసవిలో ఈ బావి పూర్తిగా ఎండి పోతుంది, వానలు పడ్డ తర్వాతా ఇందులోకి నీళ్లు వస్తాయి. – Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** నందు ప్రకృతిసిద్ధంగా ఏర్పడినటువంటి పెద్ద గుండ్లు, దుర్గం సందర్శకులు అలసట సమయములో వాటిక్రింద సేద తీర్చుకుంటారు. – Photography 2013 © Niranjan Mohammed.

.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** నందు రాతిపై ప్రకృతిసిద్ధంగా ఉన్నటువంటి **కోనేరు.**
ఈ కోనేటి ప్రకృతి అందాలు వర్ణనాతీతం. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** నందు రాతిపై ప్రకృతిసిద్ధంగా ఉన్నటువంటి **కోనేరు.**
ఈ కోనేటి ప్రకృతి అందాలు వర్ణనాతీతం. – Photography 2013 © Niranjan Mohammed.




రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** నందు రాతిపై ప్రకృతిసిద్ధంగా ఉన్నటువంటి **కోనేరు.**
ఈ కోనేటి ప్రకృతి అందాలు వర్ణనాతీతం. – Photography 2013 © Niranjan Mohammed.




రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** ప్రక్కన ఉన్న **పర్వత రావు చెరువు**. వేసవిలో ఈ చెరువు పూర్తిగా ఎండి పోతుంది, వానలు పడ్డ తర్వాతా ఇందులోకి నీళ్లు వస్తాయి. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** ప్రక్కన ఉన్న **పర్వత రావు చెరువు**. వేసవిలో ఈ చెరువు పూర్తిగా ఎండి పోతుంది, వానలు పడ్డ తర్వాతా ఇందులోకి నీళ్లు వస్తాయి. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** నందు రాతిపై నిర్మించబడిన కట్టడము.
– Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** నందు రాతిపై నిర్మించబడిన కట్టడము.
– Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** లోని అశ్వశాల (గుర్రాల) మరియు సైనికుల స్థావరం.
– Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** లోని అశ్వశాల (గుర్రాల) మరియు సైనికుల స్థావరం.
– Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** లోని అశ్వశాల (గుర్రాల) మరియు సైనికుల స్థావరం.
– Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** లోని అశ్వశాల (గుర్రాల) మరియు సైనికుల స్థావరం.

– Photography 2013 © Niranjan Mohammed.




రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** నందు రాతిపై ప్రకృతిసిద్ధంగా ఉన్నటువంటి **కోనేరు.**
ఈ కోనేటి ప్రకృతి అందాలు వర్ణనాతీతం. – Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** నందు రాతిపై చెక్కబడిన **ఆంజనేయస్వామి.** భక్తులు ఇక్కడికి వచ్చి పూజలు చేస్తారు.

– Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** నందు మరొక చోట రాతిపై చెక్కబడిన **ఆంజనేయస్వామి.** భక్తులు ఇక్కడికి కూడా వచ్చి పూజలు చేస్తారు.

– Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** పై నున్న **రామాలయం**.
శివరాత్రి, ఏకాదశి పర్వదినాల్లో, ఇక్కడికి వచ్చే ప్రజలు రామాలయంలో కూడా ప్రత్యేక పూజలు జరుపుతారు.
– Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** పై నున్న **రామాలయం**.
శివరాత్రి, ఏకాదశి పర్వదినాల్లో, ఇక్కడికి వచ్చే ప్రజలు రామాలయంలో కూడా ప్రత్యేక పూజలు జరుపుతారు.
– Photography 2013 © Niranjan Mohammed.




రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** పై రామాలయం ప్రక్కనున్న **గోష్ఠి సైనికుల** భవనం. ఇక్కడి నుండి నలుదిక్కుల పది మైళ్ళ ప్రాంతం కనిపిస్తుంది. ఇలా శత్రువుల కదలికలను గమనించేవారు.


– Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** పై నున్న **రామాలయం**.
శివరాత్రి, ఏకాదశి పర్వదినాల్లో ఇతర ప్రాంతాలనుండి కూడా ఇక్కడికి జనాలు తండోపతండాలుగా వస్తుంటారు.
– Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** పై నున్న **రామాలయం**.
శివరాత్రి, ఏకాదశి పర్వదినాల్లో ఇతర ప్రాంతాలనుండి కూడా ఇక్కడికి జనాలు తండోపతండాలుగా వస్తుంటారు.
– Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** పై నున్న **రామాలయం**.
శివరాత్రి, ఏకాదశి పర్వదినాల్లో ఇతర ప్రాంతాలనుండి కూడా ఇక్కడికి జనాలు తండోపతండాలుగా వస్తుంటారు.
– Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** పై నున్న **రామాలయం**.
శివరాత్రి, ఏకాదశి పర్వదినాల్లో ఇతర ప్రాంతాలనుండి కూడా ఇక్కడికి జనాలు తండోపతండాలుగా వస్తుంటారు.
– Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** పై నున్న **రామాలయం**.
శివరాత్రి, ఏకాదశి పర్వదినాల్లో ఇతర ప్రాంతాలనుండి కూడా ఇక్కడికి జనాలు తండోపతండాలుగా వస్తుంటారు.
– Photography 2013 © Niranjan Mohammed.




రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** పై నున్న **శివాలయం**. శివరాత్రి, ఏకాదశి పర్వదినాల్లో, ఇక్కడికి వచ్చే ప్రజలు ప్రత్యేక పూజలు జరుపుతారు. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** పై నున్న **గొలుసు బావి**.
రాజా కుటుంబీకులు ఈ బావిలోని నీళ్లు వాడేవారని ప్రతీతి. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** పై నున్న **గొలుసు బావి**.
ఈ బావి నీటితో మొఖం శుభ్రం చేసుకుంటున్న ఒక గుర్తు తెలియని వ్యక్తి. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** పై నున్న **గొలుసు బావి**.
రాజా కుటుంబీకులు ఈ బావిలోని నీళ్లు వాడేవారని ప్రతీతి. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** - కొండపైన **రాతిపై** చెక్కబడిన **మెట్లు**.
ఈ మెట్లు లేనిచో కొండ పైకి వెళ్ళడము చాలా కష్టమనే చెప్పవచ్చును. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** - కొండపైన **రాతిపై** చెక్కబడిన **మెట్లు**.
ఈ మెట్లు లేనిచో కొండ పైకి వెళ్ళడము చాలా కష్టమనే చెప్పవచ్చును. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** యొక్క గచ్చుతో కట్టిన ఒక నిర్మాణము.
శిథిలావస్థలో ఉన్న ఒక కళాత్మకమైన నిర్మాణము. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** లో కట్టబడిన కళాత్మక భావన నిర్మాణాలు,
నేడు అవి కూలి శిథిలమౌతున్నాయి. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** లో కట్టబడిన కళాత్మక భావన నిర్మాణాలు,
నేడు అవి కూలి శిథిలమౌతున్నాయి. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** లో కట్టబడిన కళాత్మక భావన నిర్మాణాలు,
నేడు అవి కూలి శిథిలమౌతున్నాయి. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** లో కట్టబడిన కళాత్మక భావన నిర్మాణాలు,
నేడు అవి కూలి శిథిలమౌతున్నాయి. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** యొక్క గచ్చు రాలిపోయిన ఒక నిర్మాణము..
శిథిలావస్థలో ఉన్న ఒక కళాత్మకమైన నిర్మాణము. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** యొక్క గచ్చుతో కట్టిన ఒక నిర్మాణము.
శిథిలావస్థలో ఉన్న ఒక కళాత్మకమైన నిర్మాణము. – Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** లో శత్రువుల కదలికలను గమనించే సైనిక స్థావరం.
– Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** లో శత్రువుల కదలికలను గమనించే సైనిక స్థావరం.
– Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** లో కొండపైన ఉన్నటువంటి **ఫిరంగి** (Cannon).

– Photography 2013 © Niranjan Mohammed.




**దేవరకొండ దుర్గం** లో కొండపైన ఉన్నటువంటి **ఫిరంగి** (Cannon).
– Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** లోని ఒక బురుజ, ఇది ప్రధాన ముఖద్వారానికి (మొదటి సింహద్వారానికి) అతి దగ్గరలో ఉంది, ముందుగానే ఉంది, దీనిని మనము కోటలోని కి ప్రవేశించకముందే, బయటనుండి చూడవచ్చును

– Photography 2013 © Niranjan Mohammed.



రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించిన **దేవరకొండ దుర్గం** లో కొండ పై కట్టబడిన శిలా ప్రాకారాలు.  నేడు అవి కూలి శిథిలమౌతున్నాయి
– Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** లో చక్కగా చెక్కబడి ఉన్న ఒక రోలు. అప్పట్లో, వీటికి చేరువలోనే వారి ఆవాసయోగ్యాలు ఉండేవని తెలుస్తుంది.

– Photography 2013 © Niranjan Mohammed.




**దేవరకొండ దుర్గం** లో చక్కగా చెక్కబడి ఉన్న మరొక ఒక రోలు. అప్పట్లో, వీటికి చేరువలోనే వారి ఆవాసయోగ్యాలు ఉండేవని తెలుస్తుంది.
– Photography 2013 © Niranjan Mohammed.




**దేవరకొండ దుర్గం** లో విశాలముగానున్న అతి పెద్ద రాతి శిలలు.
వాటి ప్రకృతి అంద-చందాలు.

– Photography 2013 © Niranjan Mohammed.




**దేవరకొండ దుర్గం** లో విశాలముగానున్న అతి పెద్ద రాతి శిలలు.

– Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** లోని ప్రకృతి అంద-చందాలు.
– Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** లో విశాలముగానున్న అతి పెద్ద రాతి శిలలు.
– Photography 2013 © Niranjan Mohammed.




**దేవరకొండ దుర్గం** లో విశాలముగానున్న అతి పెద్ద రాతి శిలలు.

– Photography 2013 © Niranjan Mohammed.




**దేవరకొండ దుర్గం** లో విశాలముగానున్న అతి పెద్ద రాతి శిలలు.

– Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** లో విశాలముగానున్న అతి పెద్ద రాతి శిలలు.

– Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** లో విశాలముగానున్న అతి పెద్ద రాతి శిలలు.

– Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** ప్రాంగణము నందు నిరుపేద కుటుంబాల నుండి వచ్చి మిఠాయిలు, పువ్వులు, కొబ్బరి కాయలు, దండలు, సోడా, ఐస్-క్రీంలు అమ్ముకునే చిన్న-చిన్న వ్యాపారస్తులు. నోరూరించే తిను బండారాలు. – Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** ప్రాంగణము నందు నిరుపేద కుటుంబాల నుండి వచ్చి మిఠాయిలు, పువ్వులు, కొబ్బరి కాయలు, దండలు, సోడా, ఐస్-క్రీంలు అమ్మకునే చిన్న-చిన్న వ్యాపారస్తులు. నోరూరించే తిను బండారాలు. – Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** ప్రాంగణము నందు నిరుపేద కుటుంబాల నుండి వచ్చి మిఠాయిలు, పువ్వులు, కొబ్బరి కాయలు, దండలు, సోడా, ఐస్-క్రీంలు అమ్ముకునే చిన్న-చిన్న వ్యాపారస్తులు. నోరూరించే తిను బండారాలు. – Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** ప్రాంగణము నందు నిరుపేద కుటుంబాల నుండి వచ్చి మిఠాయిలు, పువ్వులు, కొబ్బరి కాయలు, దండలు, సోడా, ఐస్-క్రీంలు అమ్ముకునే చిన్న-చిన్న వ్యాపారస్తులు. – Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** ప్రాంగణము నందు నిరుపేద కుటుంబాల నుండి వచ్చి మిఠాయిలు, పువ్వులు, కొబ్బరి కాయలు, దండలు, సోడా, ఐస్-క్రీంలు అమ్ముకునే చిన్న-చిన్న వ్యాపారస్తులు. – Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** ప్రాంగణము నందు నిరుపేద కుటుంబాల నుండి వచ్చి మిఠాయిలు, పువ్వులు, కొబ్బరి కాయలు, దండలు, సోడా, ఐస్-క్రీంలు అమ్ముకునే చిన్న-చిన్న వ్యాపారస్తులు. – Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** ప్రాంగణము నందు నిరుపేద కుటుంబాల నుండి వచ్చి మిఠాయిలు, పువ్వులు, కొబ్బరి కాయలు, దండలు, సోడా, ఐస్-క్రీంలు అమ్ముకునే చిన్న-చిన్న వ్యాపారస్తులు. – Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** ప్రాంగణము నందు నిరుపేద కుటుంబాల నుండి వచ్చి మిఠాయిలు, పువ్వులు, కొబ్బరి కాయలు, దండలు, సోడా, ఐస్-క్రీంలు అమ్ముకునే చిన్న-చిన్న వ్యాపారస్తులు. – Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** ప్రాంగణము నందు నిరుపేద కుటుంబాల నుండి వచ్చి మిఠాయిలు, పువ్వులు, కొబ్బరి కాయలు, దండలు, సోడా, ఐస్-క్రీంలు అమ్ముకునే చిన్న-చిన్న వ్యాపారస్తులు. – Photography 2013 © Niranjan Mohammed.




**దేవరకొండ దుర్గం** ప్రాంగణము నందు నిరుపేద కుటుంబాల నుండి వచ్చి మిఠాయిలు, పువ్వులు, కొబ్బరి కాయలు, దండలు, సోడా, ఐస్-క్రీంలు అమ్ముకునే చిన్న-చిన్న వ్యాపారస్తులు. – Photography 2013 © Niranjan Mohammed.




**దేవరకొండ దుర్గం** ప్రాంగణము నందు నిరుపేద కుటుంబాల నుండి వచ్చి మిఠాయిలు, పువ్వులు, కొబ్బరి కాయలు, దండలు, సోడా, ఐస్-క్రీంలు అమ్ముకునే చిన్న-చిన్న వ్యాపారస్తులు. – Photography 2013 © Niranjan Mohammed.




**దేవరకొండ దుర్గం** పైనున్న **రామాలయం** నుండి తీయబడ్డ చిత్రం - ఇందులో మీరు **దేవరకొండ** నగరాన్ని (గ్రామాన్ని) స్పష్టముగా మరియు పూర్తిగా చూడవచ్చును.  – Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** పైనున్న **రామాలయం** నుండి తీయబడ్డ చిత్రం - ఇందులో మీరు **దేవరకొండ** నగరాన్ని (గ్రామాన్ని) స్పష్టముగా చూడవచ్చును. – Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** పైనున్న **రామాలయం** నుండి తీయబడ్డ చిత్రం - ఇందులో మీరు **దేవరకొండ** నగరాన్ని (గ్రామాన్ని) స్పష్టముగా చూడవచ్చును. – Photography 2013 © Niranjan Mohammed.




**దేవరకొండ దుర్గం** పైనున్న **రామాలయం** నుండి తీయబడ్డ చిత్రం - ఇందులో మీరు **వెంకటేశ్వర థియేటర్** మరియు **ఇస్లాంపూరా** పరిసర ప్రాంతాలను చూడవచ్చును. – Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** పైనున్న **రామాలయం** నుండి తీయబడ్డ చిత్రం - ఇందులో మీరు **వెంకటేశ్వర థియేటర్** మరియు పరిసర ప్రాంతాలను చూడవచ్చును. – Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** పైనున్న **రామాలయం** నుండి తీయబడ్డ చిత్రం - ఇందులో మీరు **వెంకటేశ్వర థియేటర్** మరియు **మనోజ్ థియేటర్** ను చూడవచ్చును. – Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** పైనున్న **రామాలయం** నుండి తీయబడ్డ చిత్రం - ఇందులో మీరు **మసీదు, ఆలయము** మరియు **కోట ప్రధానద్వార** (ముఖద్వారము) ప్రాంతమును ఈ చిత్రములో చూడవచ్చును. – Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** పైనున్న **రామాలయం** నుండి తీయబడ్డ చిత్రం - ఇందులో మీరు **మార్కెట్** రోడ్ **'శివాలయం'** మరియు **డిండి** రోడ్ **'వైష్ణవి ఫంక్షన్ హాల్'** ను చూడవచ్చును. – Photography 2013 © Niranjan Mohammed.



**దేవరకొండ దుర్గం** పైనున్న **రామాలయం** నుండి తీయబడ్డ చిత్రం - **కస్తూరిభా గాంధీ** (గిరిజన) **బాలికల విద్యాలయము** మరియు **ప్రభుత్వ ఆదర్శ పాఠశాలను** (TELANGANA MODEL SCHOOL) ఈ చిత్రములో చూడవచ్చును. – Photography 2013 © Niranjan Mohammed.



**నిరంజన్ మొహమ్మద్**

పుస్తక రచయిత, వీరు **July 19, 2013** రోజున, దేవరకొండ ఖిల్లా (దుర్గం) ను సందర్శించి, అక్కడి భౌతిక అంశాలను పరిశీలిస్తూ ఎన్నో చిత్రాలను (పైన చూపబడిన) స్వయానా తీయడము జరిగింది.

# ★ రేచర్ల పద్మనాయక వెలమ రాజుల చరిత్రకు ఆధారాలు, శిలా శాసనాలు ★

---

- **రాచకొండ-దేవరకొండ** వెలమ రాజుల యొక్క చరిత్రకు నేటికి ప్రధాన మూలాలు(ఆధారాలు):

  రాచకొండ, **దేవరకొండ**, బోనగిరి, ఐనవోలు, బెల్లంకొండ, దేవులమ్మనగరం, **ఉమామహేశ్వరం**, ఓరుగల్లు, సింహాచలం, మరియు శ్రీకూర్మం మొదలగు చోట్ల రాయబడ్డ శిలా శాసనాలు.

- రాచకొండ-దేవరకొండ వెలమ రాజుల యొక్క సాహిత్య చరిత్రకు ప్రధాన మూలాలు(ఆధారాలు):

  **సంగీత రత్నాకరం**, రసవర్ణ సుదారకం, మదన విలసబాణం, భోగిని దండకం, హరిచంద్రోపాఖ్యానం, సింహాసన ద్వాత్రింశిక, వెలుగోటివారి వంశావళి, చాటువులు, సురభివంశ చరిత్ర, **ఫిరిస్త** (Muhammad Qasim Hindu Shah Astarabadi) రచనలు మరియు సమకాలీన రాజవంశాలైన గజపతులు, రెడ్డి రాజులు, విజయనగర రాజుల శాసనాలు.

---

- నిరంజన్ మొహమ్మద్.

- రాచకొండ, దేవరకొండ, మరియు భువనగిరి రేచర్ల వెలమ రాజుల యొక్క ప్రధాన గిరి దుర్గాలు. ఇగా ఓరుగల్లు, ఆమనగల్లు, అనంతగిరి, అరువపల్లి, పొడిచేడి, అనుముల, పానగల్, మరియు జల్లిపల్లి, భూతలముపై ఉన్న వారియొక్క కోటలు.

- **రాచకొండ–దేవరకొండ** పద్మనాయక వెలమ రాజులకు వైష్ణవ ఆచార్యులైనటువంటి **శ్రీరంగం** వేదాంత దేశికులతో సంభందాలు ఉన్నాయి. బహుశా, శ్రీరంగం వేదాంత దేశికులు **మాదానాయడు** (యెఱ్ఱదాచనాయడు) కుమారుడైనటువంటి **వెన్నమనాయడు**కి విద్య బోధనలు చేసి ఉండవచ్చు, అని కూడా తెలుస్తుంది.

- **రాచకొండ–దేవరకొండ** వెలమ రాజులు శైవ మరియు వైష్ణవ దేవాలయాలకు గడులను, గోపురాలను, చెరువులను కట్టించారు మరియు చాలినంత ధనాన్ని బహుకరించారు. వెలమ రాజులు ముందుగా శైవమతాన్ని పోషిస్తూ, ఆ తర్వాతా వైష్ణవమతాన్ని పోషిస్తూ వచ్చారు. వారు కట్టించిన గుడులు, గోపురాలు, కోటలు, స్థలాలు, ప్రదేశాలు:

  రాచకొండ, దేవరకొండ, కౌలాస్, భీంగల్, హస్తల్‌పూర్, రామగిరి ఖిల్లా, కోయిలకొండ, పెద్ద రేవల్లి, భువనగిరి,

చరగొండ, ఉర్లుగొండ, అనంతగిరి, ఉమామహేశ్వరం, జాతరరేవు, మున్ననూర్, దోమలపల్లి, మట్టపల్లి, వెల్లటూరు, కందికొండ, ఇనుగుర్తి, మొదలగు ప్రాంతాలు.

- రాచకొండ–దేవరకొండ వెలమ రాజులు పరిపాలించిన ప్రాంతాలు ఎక్కువగా ఇప్పటి **నల్గొండ**, **మహబూబ్ నగర్** జిల్లాలలో ఉన్నాయి.

★ ★ ★

ముఖ్యముగా, మనము గమనించవలసిన విషయాలు:

1. ఆనాటి రైతు బృందాల్లో ప్రబలమైన వెలమ కులానికి చెందిన **బేతాళనాయుడు** అనే వ్యక్తి రేచర్ల వెలమ **వంశస్థాపకుడు**.
2. **యెఱ్ఱదాచానాయుడు** యొక్క పెద్ద కుమారుడైన **మొదటి సింగమనాయుడు**, రేచర్ల వెలమ **రాజ్య స్థాపకుడు**.
3. **రేచర్ల వెలమ** రాజులు **రాచకొండ–దేవరకొండ** దుర్గాలను కేంద్రముగా చేసుకొని, క్రీ. శ. 1326 నుంచి 1475 వరకు సుమారు **150** (నూటా యాభై) సంవత్సరాల పాటు యావత్ తెలంగాణను పరిపాలించారు.
4. క్రీ. శ.1475 నాటికి, **లింగమనాయుడు** పాలన తర్వాతా **స్వతంత్ర పద్మనాయక సామ్రాజ్యము** పూర్తిగా **అస్తమించింది**.

---

- నిరంజన్ మొహమ్మద్.

# చరిత్రకు ఇతర ఆధారాలు

---

1. 'స్వతంత్ర పద్మనాయక రాజ్యం' అస్తమించడం
   https://en.wikipedia.org/wiki/Kapilendra_Deva

2. బహమనీ సుల్తాన్ 'మహమ్మద్ షా' (Muhammad Shah III Lashkari) క్రీ. శ. 1470 నుండి క్రీ. శ.1475 నాటికి తెలంగాణను గోల్కొండతో సహా పూర్తిగా వశపరుచుకున్నాడు.
   https://en.wikipedia.org/wiki/Muhammad_Shah_III_Lashkari

3. దేవరకొండ దుర్గం 'కృష్ణదేవరాయ'ల ఆధీనంలోకి
   https://en.wikipedia.org/wiki/Krishnadevaraya

4. దేవరకొండ దుర్గం 'కుతుబ్ షాహీ'ల ఆధీనంలోకి
   క్రీ. శ. 1529 లో కృష్ణదేవరాయల మరణము తర్వాత దేవరకొండ 'కుతుబ్ షాహీ'ల ఆధీనములోనికి వచ్చింది.
   https://en.wikipedia.org/wiki/Qutb_Shahi_dynasty

5. దేవరకొండ దుర్గం 'మొగల్' ప్రభువుల ఆధీనంలోకి
   డెక్కన్ లో భాగంగా దేవరకొండ క్రీ. శ. 1687 లో 'కుతుబ్ షాహీ'లను ఓడించిన 'మొగల్' ప్రభువుల అధీనములోనికి వచ్చింది.
   https://en.wikipedia.org/wiki/Siege_of_Golconda

6. మొగల్ బాదుషా మహమ్మద్ యొక్క వజీరైనా 'నిజాం ఉల్-ముల్క్' ఢిల్లీ పరిస్థితులతో విసుగెత్తి తిరిగి వచ్చి హైదరాబాద్ రాజధానిగా స్వాతంత్ర్యం ప్రకటించుకొని, క్రీ.శ. 1725 లో 'అసఫ్ జాహీ'ల పాలనకు నాంది పలికాడు.

https://en.wikipedia.org/wiki/Nizam-ul-Mulk,_Asaf_Jah_I

# చరిత్ర మూల గ్రంధాలు – రచయితలు

---

ఈ చిరు పుస్తకాన్ని వ్రాయుటకు ఎంచుకున్న మూల గ్రంధాలు మరియు వాటి రచయితలు.

1. **వెలుగోటివారి వంశావళి** – కీ. శే. శ్రీ. నేలటూరి వెంకటరమణయ్య.
2. **వెలుగోటివారి వంశచరిత్రము** - కీ. శే. శ్రీ. వెల్లాల సదాశివశాస్త్రి.

**కీ. శే. శ్రీ. నేలటూరి వెంకటరమణయ్య** (1883-1977), వీరు సుప్రసిద్ధ చారిత్రక పరిశోధకులు, **ప్రకాశం** జిల్లా **నేలటూరు** గ్రామంలో 1883లో జన్మించారు. వీరి తండ్రి: సుబ్బయ్య, తల్లి: పాపమ్మ. వీరు, ప్రాచీనసాహిత్యంలో విశేష కృషి చేశారు. వీరు కేవలము చరిత్రకారులు మాత్రమేకారు, ఆంధ్రమున చక్కని కృషిచేసి **భాషా వాఙ్మయ చారిత్రక** విషయములమీద ఎన్నో వ్యాసాలను వ్రాసారు. వాటన్నింటిని ఒక సంపుటముగా చేసి హైదరాబాదు **ఆంధ్ర సారస్వత పరిషత్తు** వారు 1967 లో '**వాఙ్మయ వ్యాసమంజరి**' పేరుతో ప్రచురించారు. వీరికున్న తెలుగు ప్రబంధ పఠానాశక్తి చాలా గొప్పది అని చెప్పుకోవచ్చును. వీరు చక్కని కథకులు కూడా, చారిత్రికేతి వృత్తములను గ్రహించి తెలుగులోను, ఇంగ్లీషులోను చాలా కథలు వ్రాసారు. వీరు 1977 లో స్వర్గస్తులైనారు.

**కీ. శే. శ్రీ. వెల్లాల సదాశివశాస్త్రి** (1861-1925), **మహబూబ్‌నగర్** జిల్లా, **పెబ్బేరు** మండలంలోని **అయ్యవారిపల్లె** వీరి స్వగ్రామం. వీరు 1861లో జన్మించారు. వీరి తండ్రి: శంకరజ్యోసులు, తల్లి: వెంకటసుబ్బమ్మ. వీరు **జటప్రోలు** (కొల్లాపురం) సంస్థానాధీశులైన **శ్రీ. సురభి మాధవరాయల**వారి ఆస్థానకవి. వీరు ప్రధానంగా చరిత్ర సంబంధిత రచనలు చేసారు. ఈయన **జటప్రోలు** సంస్థానంలో నివసించారు. **శ్రీ. సురభి మాధవరాయలు** వ్రాసిన **చంద్రికా పరిణయం** కావ్యానికి **అవధానం శేషశాస్త్రి** గారితో కలిసి వ్యాఖ్యానము వ్రాసారు. వీరు 1925 లో పరమపదించారు.

# THE MACKENZIE COLLECTION – " మెకెంజీ కలెక్షన్ "



**Colonel Colin Mackenzie - కర్నల్ కోలిన్ మెకెంజీ**

**కర్నల్ కోలిన్ మెకెంజీ** CB, (1754 – 8 May 1821) – బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీలో స్కాటిష్ ఆర్మీ అధికారి (Scottish Army Officer), తరువాత భారతదేశానికి మొదటి సర్వేయర్ జనరల్ (The first Surveyor General of India) అయ్యాడు. అతను పురాతన వస్తువులను సేకరించేవాడు మరియు **ప్రాచ్య శాస్త్రవేత్త** (Orientalist). అతను దక్షిణ భారతదేశాన్ని సర్వే చేసాడు, మతం, మౌఖిక చరిత్రలు, శాసనాలు మరియు ఇతర సాక్ష్యాలను అధ్యయనం చేయడానికి స్థానిక వ్యాఖ్యాతలు మరియు పండితులను ఉపయోగించుకున్నాడు, మొదట్లో వ్యక్తిగత ఆసక్తితో మరియు తరువాత సర్వేయర్‌గా ఎంతో కృషి చేశాడు.

ఈ రోజు మనము, **దేవరకొండ దుర్గం** యొక్క చరిత్రను **సంపూర్ణము**గా తెలుసుకో గలుగుతున్నాము అంటే, అది కేవలము **కోలిన్ మెకెంజీ** గారి కృషి ఫలితమే అని చెప్పుకోవచ్చును. అది ఎలా అంటే, అతను గనుక అప్పటి చారిత్రిక సమాచారాన్ని సేకరించి, భద్రపరుచకపోతే, అదంతా పెద్దమొత్తంలో కనుమరుగైపోయేది. ఇక మనము తెలుకోవడానికి పెద్దగా చెప్పుకోదగ్గ సమాచారమేమి మిగిలి ఉండేది కాదేమో, అని తెలుస్తుంది.

---

- నిరంజన్ మొహమ్మద్.

అతని పత్రాలు, మాన్యుస్క్రిప్ట్‌లు, కళాఖండాలు మరియు కళాఖండాల సేకరణలో ఎక్కువ భాగం ఇప్పుడు **బ్రిటిష్ మ్యూజియం** (British Museum) మరియు **బ్రిటిష్ లైబ్రరీ** (British Library) యొక్క **ఓరియంటల్ మరియు ఇండియా ఆఫీస్ కలెక్షన్స్‌లో** (Oriental and India Office Collections) ఉన్నాయి, అయినప్పటికీ కొంత భాగం మద్రాసులోని ప్రభుత్వ మ్యూజియంలో (Government Museum, Madras) మిగిలి ఉన్నాయి.

వెలుగోటివారి వంశావళిని 1939 లో శ్రీ. నేలటూరి వెంకట రమణయ్య గారు (Reader in Indian History and Archaeology, University of Madras) అప్పటి ఆచార్యులైనటువంటి  శ్రీ. కే. ఏ. నీలకంఠ శాస్త్రి గారి సంపాదకీయంలో వ్రాసారు. అందుకు కూడా వారిద్దరు ఒక రెండు మూల పత్రాల సేకరణను ఉపయోగించడము జరిగింది. అవేమిటంటే, 'Government Oriental Manuscripts Library of Madras' లో ఉన్న 'Mackenzie Collection Numbers: **14-4-17** and **15-4-3**', చారిత్రిక పత్రాలు.

★ ★ ★

**కోలిన్ మెకంజీ**, **May 08, 1821** న భారతదేశంలో కలకత్తాలోని తన ఇంటిలో మరణించాడు మరియు సౌత్ పార్క్ స్ట్రీట్ శ్మశానవాటిక (South Park Street Cemetery) లో ఖననం చేయబడ్డాడు. అతని మరణం తర్వాత, అతని భార్య పెట్రోనెల్లా (Petronella), అప్పటి బెంగాల్ ప్రభుత్వానికి **రూ. 20,000/-** (ఇరవై వేల రూపాయలు) తాత్కాలిక  ధరకు సేకరణలను అందించింది.

**కోలిన్ మెకంజీ** మరణించాక, అతని స్థానములోకి వచ్చిన అధికారికి దాదాపు ఒక లక్ష పేజీల (100,000 Pages) వరకు ఉన్న ఈ వ్రాత-పత్రాలను, ఇతర సేకరణలను ఏంచేయాలో అర్థం కాలేదు. వాటిని ఏంచేయాలో తెలియక, కంపెనీ అధికారులు తలలు పట్టుకొని కూర్చునేవారు.  అప్పుడు **కోలిన్ మెకంజీ** మిత్రుడు **H. H. Wilson** (Horace Hayman Wilson) అనే అధికారి వాటిని క్రోడీకరించటానికి ముందుకు వచ్చాడు,

అందుకు కంపెనీ బోర్డు వెంటనే అనుమతిని ఇచ్చింది. **విల్సన్** (H. H. Wilson) వెంటనే **కోలిన్ మెకంజీ** సేకరణలను పరిశీలించి వాటికి ఇండెక్స్ నంబర్లు ఇచ్చి, ఆ వివరాలన్నింటినీ "Meckenzie Collection – A Descriptive Catalogue of the Oriental Manuscripts and Other Articles" అనే పేరుతో రెండు వాల్యూములు వెలువరించాడు. వాటిలో; **2070** స్థానిక చరిత్రలు, **8070** శాసనాలు, పన్నెండు భారతీయ భాషలకు చెందిన **1568** కావ్యాలు (ఇందులో, **176** తెలుగు కావ్యాలు), **2159** ఇంగ్లీష్ అనువాదాలు, **79** పటాలు, **2630** డ్రాయింగ్స్, **106** చిత్రాలు, **6218** నాణాలు ఉన్నాయి.

భారతీయులు చరిత్రను రకరకాల రూపాల్లో భద్రపరచుకున్నారని **కోలిన్ మెకంజీ** ముందే గ్రహించాడు. ఏ చోట్ల భారతదేశ చరిత్ర నిక్షిప్తమైఉందో కూడా **కోలిన్ మెకంజీ** గుర్తించాడు. వాటిని తన జీవితకాలమంతా అంకుఠిత దీక్షతో శ్రమించి సేకరించాడు. **విల్సన్** (H. H. Wilson) అన్నట్లుగా, **కోలిన్ మెకంజీ** సేకరణలో **శాసనాలు**, **కైఫియతులు**, ముఖ్యమైనవి. వీటి ద్వారా, అప్పటి సామజిక వ్యవస్థ, సాహిత్యం, అలనాటి పాలకుల వంశావళి, ఆలయాలు, వాటికి ఇచ్చిన దానాలు, వాటి మాన్యాలు, ఆ ప్రాంతంలో పండే పంటలు, ప్రజలు కట్టిన పన్నులు, ఆ గ్రామపుట్టుపూర్వోత్తరాల గురించి చెప్పిన కథలు, ఆ నాటి గాథలు, నమ్మకాలు, విశ్వాసాలు, ఆచారవ్యవహారాలు లాంటి అనేక సంగతులు తెలుస్తాయి. **కోలిన్ మెకంజీ** వీటిని సేకరించి ఉండకపోతే చాలా వరకు స్థానిక విషయాలు కాలగర్భంలో కలిసిపోయేవి.

**కోలిన్ మెకంజీ** చెల్లెలు, **మేరీ మెకంజీ** స్కాట్లాండ్ లో ఉండేది. **మేరీ** తన తమ్ముడు 29 ఏండ్ల వయసులో ఉన్నపుడు చూడటమే తప్ప, **కోలిన్ మెకంజీ** భారతదేశములో ఏమి సేకరించాడో కళ్లారా చూడలేదు. **కోలిన్ మెకంజీ** ఒకసారి భారతదేశం వచ్చిన తర్వాతా, ఒక్కసారి కూడా స్కాట్లాండ్ (ఇంగ్లాండ్) దేశానికి తిరిగి వెళ్లలేకపోయాడు. చివరకు అనారోగ్య కారణాలవల్ల భారతదేశంలోనే మరణించాడు.

ఉత్తరప్రత్యుత్తరాలు ద్వారా, అక్కాతమ్ముళ్ల అనుభందం ఏండ్ల తరబడి కొనసాగింది. ఆ పరిమిత జ్ఞానముతోనే, ఆమె వేయించిన '**మెకంజీ జ్ఞాపిక ఫలకం**' లోని ఈ వ్యాఖలు:

"నాలుగు దశాబ్దాల పాటు భారతదేశంలో ప్రాచీన చరిత్ర, సాహిత్యం, పురావస్తు వస్తువుల సేకరణలో – మానవశ్రమకు, అన్వేషణకు, మించి చేసిన విశేష కృషి వల్ల నేడు ఎంతో విలువైన అపారసంపద ప్రపంచానికి కనుకగా మిగిలింది."

**కోలిన్ మెకంజీ** వృత్తిరీత్యా ఒక మిలిటరీ అధికారి. మైసూరు, పాండిచ్చేరి, శ్రీలంక, జావాలలో జరిగిన అత్యంత సంకటమైన యుద్ధాలలో పాల్గొన్నాడు. ఆ తర్వాతా ఒక సర్వేయర్ గా భారతదేశంలో అనేక ప్రాంతాల మ్యాపులను తయారుచేసాడు. **కోలిన్ మెకంజీ** చారిత్రిక ఆధారాలను సేకరించటంద్వారా తన మేధోపరమైన దాహాన్ని తీర్చుకునేవాడేమో!

**కోలిన్ మెకంజీ** తన సహాయకులను గొప్పగా ప్రేమించాడు, గౌరవించాడు, వారు మరణించినపుడు బాధపడ్డాడు, స్మారకచిహ్నాలు నెలకొల్పాడు, తన వీలునామాలో కొన్ని ఏర్పాట్లు చేసాడు. ఇవన్నీ ఒక 'అధికారి–సేవకుడు' అనే అనుభందం క్రిందకు రావు. **కోలిన్ మెకంజీ** ఒక పరిపూర్ణ మానవుడు కాబట్టే, ఆ సుగుణాలు అతనిలో ఉన్నాయి.

నేడు మనము, **రేచర్ల** పద్మనాయక వెలమ రాజుల **వంశావళిని** మరియు **శ్రీనాథమహాకవి** దేవరకొండ దుర్గాన్ని సందర్శించి **లింగమనాయుడు** సైన్యము యొక్క ధైర్య సాహసాలను, గొప్పతనాన్ని, శౌర్యాన్ని పొగుడుత్తూ చెప్పిన కొన్ని పద్యాలను చూడగలుగుతున్నామంటే, **కోలిన్ మెకెంజీ** గారు చేసిన కృషి (**వెలుగోటివారి వంశావళి** ని రచించుటకు దోహదపడ్డ చారిత్రిక పత్రాల సేకరణయే) ఫలితమేనని నిస్సందేహంగా చెప్పవచ్చును.

కాబట్టి, నేను రాబట్టిన **దేవరకొండ దుర్గం** యొక్క **చారిత్రిక ఆధారాల**ను మీ అందరి ముందు ఉంచుటకు, **కోలిన్ మెకెంజీ** గారి గురించి వ్రాయక తప్పలేదు.

– **ధన్యవాదములు!**

# హృదయపూర్వక విజ్ఞప్తి

---

దేవరకొండ దుర్గాన్ని సాధ్యమైనంత వరకు శిథిలావస్థ నుంచి
కాపాడి ఒక పర్యాటక కేంద్రంగా మార్చవలెను.

1. **దేవరకొండ** దుర్గాన్ని **శిథిలావస్థ** నుంచి కాపాడి, ఒక **పర్యాటక కేంద్రం**గా మార్చవలెనని. సందర్శకులను ఆకట్టుకునే విధంగా పరిసరాలను ఎల్లప్పుడూ **పరిశుభ్రముగా** ఉంచవలెనని విజ్ఞప్తి.

2. ఇక్కడికి వచ్చే సందార్శకులకు దేవరకొండ దుర్గం విశేషాలను తెలుపడానికి ఒక చిన్న **మ్యూజియం**, ఒక చిన్న **పార్క్**, దానితో పాటు **ఎక్కువగా నీడను ఇచ్చే చెట్లు** నాటి, ప్రాంగణాన్ని ఒక **వేసవి విడిది** (Summer Resort) గా చేయవలెనని విజ్ఞప్తి.

3. నగర వాసులందరికి ఉపయోగపడేలా ఈ ప్రాంగణములో ఒక **సభావేదిక**ను నిర్మించి **సంసకృతిక కార్యాక్రమాలకు**, **మేధో ఉపన్యాసాలకు** వాడుకోవలెనని మరియు అట్టి సభావేదికను అత్యవసర పరిస్థితుల్లో గ్రామ ప్రజలందరికి ఒక **అత్యవసర ఆశ్రయము** (Emergency Shelter) గా వాడుకోవలెనని, నా యొక్క హృదయపూర్వక విజ్ఞప్తి.

---

- నిరంజన్ మొహమ్మద్.

# ABOUT THE AUTHOR

# రచయిత గురించి



## NIRANJAN MOHAMMED

( An independent research scholar, in diversified fields.)

వీరు దేశ విదేశాల్లో, వివిధ రంగాల్లో ఆసక్తిగల పరిశోధకులు.

గొప్ప పాఠకులు, ఉపన్యాసకులు, బహు భాష కోవిదులు.

వీరు మూడు సంవత్సరాల పాటు 1987–1989 (8వ తరగతి నుండి 10వ తరగతి) వరకు దేవరకొండ గ్రామములో ఉన్న Z.P.H.S. ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. అప్పుడు వీరికి పాఠాలు చెప్పినటువంటి కొందరి ఉపాధ్యాయుల పేర్లు:

కీ.శే. శ్రీ. వనం పర్వతాలు – హిందీ పండితులు

కీ.శే. శ్రీ. నర్సింహా రెడ్డి – గణిత శాస్త్రము

కీ.శే. శ్రీ. జి. వెంకులు – సామాన్య శాస్త్రము

కీ.శే. శ్రీ. పి. కృష్ణమూర్తి — తెలుగు, ఆంగ్ల పండితులు

కీ.శే. శ్రీ. విశ్వం – ఆంగ్లము, హిందీ పండితులు

కీ.శే. శ్రీ. దళవాయి డేవిడ్ – ఆంగ్లము, సాంఘీక శాస్త్రము

శ్రీ. డా. పి. బాలనర్సయ్య – ఆంగ్లము, హిందీ పండితులు

శ్రీ. సోమ బ్రహ్మం – తెలుగు పండితులు

శ్రీ. వనం చంద్రమౌళి – సాంఘీక శాత్రము, క్రీడలు

శ్రీ. ఎడ్విన్ – ఆంగ్ల పండితులు

కీ.శే. శ్రీ. ధర్మారెడ్డి గారు అప్పటి ప్రధానోపాధ్యాయులుగా ( *School Head Master* ) పనిచేస్తున్నారు.

రచయిత, **దేవరకొండ దుర్గం** చరిత్రను వ్రాయుటకు అతి ముఖ్యమైన కారణము ఏమిటంటే, **దేవరకొండ ఖిల్లా** (**దేవరకొండ దుర్గం**) ఒక పర్యాటక కేంద్రముగా మారి, ప్రాంగణము నందు నిరుపేద కుటుంబాల నుండి వచ్చి మిఠాయిలు, పువ్వులు, కొబ్బరి కాయలు, దండలు, సోడా, ఐస్-క్రీంలు అమ్ముకునే చిన్న-చిన్న వ్యాపారస్తులకు ఎల్లప్పుడూ ఒక జీవనోపాధి లభించాలనేదే వీరి ఆశయము.

★ ★ ★

--- MORE ABOUT THE AUTHOR ---


NIRANJAN MOHAMMED
**https://www.niranjan.ca**

**Mobile: +91. 995 197 1572**


S/o:
Late Sri. **Mohammed Jahangeer, R.M.P.**
SHAMEEM CLINIC
Beside: Munsif Megistrate Court
Devarakonda – 508 248.

( Practiced Medicine: **1988 – 2020** )

# FOR COPIES
# ప్రతులకు

For a printed or a digital copy of this book,
you may visit the following website.
There you will find all the necessary instructions.

ఈ పుస్తకం యొక్క ముద్రించబడిన ప్రతుల కోసం మరియు డిజిటల్ ప్రతుల కోసం, మీరు ఈ క్రింద చూపబడిన వెబ్‌సైట్‌ని సందర్శించవచ్చు. అచ్చట మీకు అవసరమైన సూచనలు లభించును.

**DEVARAKONDA.ORG**

ఈ పుస్తకంలో మీరేమైన తప్పులు, లోపాలు గమనించినా లేదా ఏమైనా సమాచారం చేర్చవలసిన అవసరముందనుకున్నా, వెంటనే రచయితకు తెలియచేయగలరు.

ధన్యవాదములు!

---

- నిరంజన్ మొహమ్మద్.

# దేవరకొండ దుర్గం

కవిసార్వభౌముడు శ్రీనాథమహాకవి రెడ్డి రాజుల రాయబారిగా దేవరకొండ దుర్గానికి వచ్చి లింగమనాయడు సైన్యము యొక్క ధైర్య సాహసాలను, గొప్పతనాన్ని, శౌర్యాన్ని పొగుడుత్తూ చెప్పిన పద్యాల్లో మచ్చుకు రెండు:

ఉ. వాదులువాద విద్యల సు ! వర్ణముగాంచుట యద్భుతంబె యీ
మాదాయ లింగశౌరి గరి ! మంబుగ నల్ల యవీరభద్రుఁడున్
వాదము చేసి దేహము సు ! వర్ణమయంబుగ వాని యందియున్
ఖేదము దక్కి యండు దల ! క్రిందయి వ్రేలుచు విఱ్ఱవీఁగుచున్.

ఉ. బల్లరగండలింగ విభు ! పాదమునందుఁ బసిండియందె తా
ఘల్లరు ఘల్లు ఘల్లు రన ! ఘల్లని మ్రోయఁగ భీతి గుండియల్
ఝల్లురు ఝల్లు ఝల్లు రన ! ఝల్లన నల్లలనాడు చుందు రా
యల్లయరెడ్డి వేముఁడును ! నాతనితమ్ముఁడు వీరభద్రుఁడున్.

\- నిరంజన్ మొహమ్మద్,

Devarakonda, July 30, 2024.

ISBN: 978-1-77375-122-1
9 781773 751221

DIAMOND BOOKS™